నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప
శుక్రవారం 28 మార్చి 2025 : పేజీలు 8

# ప్రొద్దుటూరులో ఉద్రిక్తత!



## గోపవరం పంచాయితీ ఉపసర్పంచ్ ఎన్నికలో ఘర్షణ

## రాళ్ళు రువ్వుకున్న వైసీపీ - టీడీపీ వర్గాలు

## పలు వాహనాలు ధ్వంసం

## ఉపసర్పంచ్ ఎన్నిక వాయిదా


ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: ప్రొద్దుటూరు మండలంలోని గోపవరం పంచాయతీ ఉప సర్పంచి ఎన్నిక తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. వైసీపీ – టీడీపీ వర్గాల మధ్య రాళ్ల దాడులు జరిగాయి. ఈ దాడుల్లో పలువురికి రక్త గాయాలు కాగా పలు వాహనాలు ధ్వంసం అయినట్టు తెలుస్తోంది. దాడులకు పాల్పడింది టీడీపీ శ్రేణులేనని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ దాడుల నేపథ్యంలో ఉప సర్పంచ్ ఎన్నిక వాయిదా పడింది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ మేరకు గోపవరం పంచాయతీ ఉప సర్పంచ్ ఎన్నికకు బుధవారం అధికారులు అన్ని రకాల ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉదయం 6 గంటల నుంచి గోపవరం పంచాయతీ కార్యాలయం పోలీసుల ఆధీనంలో వుంది. 11 గంటలకు ఉప ఎన్నిక జరగాల్సి వుండగా అటు టిడిపి, ఇటు వైసీపీ వర్గీయులు వారి వారి వార్డు మెంబర్స్ తో కార్యాలయానికి అర కిలోమీటరు సమీపంలో వున్నారు. కాగా 11 గంటల లోపు వార్డు మెంబర్స్ కార్యాలయంలోకి చేరుకోవాల్సి వుండగా 10.45 కు టిడిపి వార్డు మెంబర్స్ కార్యాలయంలోకి చేరుకున్నారు. వైసీపీ వార్డు మెంబర్స్‌లో వార్డు మిగతా 2పేజీలో

## మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డికి..

# ఝలక్

### ఖాజీపేట వైస్ ఎంపీపీగా ముమ్మడి స్వప్న..

### చక్రం తిప్పిన దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డి



ఖాజీపేట మేజర్‌న్యూస్ :
ఖాజీపేట మండల వైస్ ఎంపీపీ ఎన్నికలో మైదుకూరు మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డికి ఖాజీపేట వైకాపా ఎంపీటీసీలు, ఏపీఐఐసీ డైరక్టర్ దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డిలు ఝలక్ ఇచ్చారు. వివరాల్లోకి వెళితే మిగతా 2పేజీలో

# కడప జడ్పీ పీఠం వైసీపీదే..

## చైర్మన్‌గా రామగోవిందరెడ్డి ఏకగ్రీవం




- చైర్మన్ ఎన్నికకు జడ్పీ ప్రత్యేక సమావేశం
- ఎన్నికల అధికారిగా వ్యవహరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి
- జడ్పీ సీఈఓకు నామినేషన్ సమర్పించిన బిమఠం జడ్పీటీసీ రామగోవిందరెడ్డి
- సమావేశంలో ప్రతిపాదించిన పోరుమామిళ్ళ జడ్పీటీసీ చెన్నయ్య
- బలపరిచిన వేముల సభ్యులు బయపురెడ్డి
- ఏకగ్రీవం అయినట్లు కలెక్టర్ ప్రకటన
- ప్రమాణస్వీకారం.. ధృవీకరణ పత్రం అందజేత
- అభినందనలు తెలిపిన కలెక్టర్, ఎంపీ అవినాష్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు
- ఎన్నికకు కూటమి సభ్యులు దూరం

కడప బ్యూరో – మేజర్ న్యూస్

ఉమ్మడి కడప జిల్లా పరిషత్ పీఠంను వైసీపీ కైవసం చేసుకుంది. జిల్లా పరిషత్ చైర్మన్‌గా వైసీఎం బిమఠం జడ్పీటీసీ ముత్యాల రామగోవిందరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఒకే ఒక్క నామినేషన్ రావడంతో ఏకగ్రీవం అయినట్లు ఎన్నికల అధికారి కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ప్రకటించారు. అనంతరం రామగోవిందరెడ్డి జడ్పీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. కలెక్టర్ ధృవీకరణ పత్రాన్ని అందజేశారు. మిగతా 2పేజీలో





# కూటమి వచ్చాకే..

# కాశీనాయన క్షేత్రంలో కూల్చివేతలు

## వైయస్ జగన్ ట్వీట్

కడప బ్యూరో – మేజర్ న్యూస్

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఆలయాలపై జరుగుతున్న దాడులు, అసత్య ప్రచారాన్ని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. ఆలయాలపై దాడులు చేసేదీ వీళ్లే, అబద్ధాలను ప్రచారం చేసేదీ వీళ్లే అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి వీరికి హిందూ ధర్మంపైన, ఆలయాల పరిరక్షణపైనా మాట్లాడే హక్కు ఉందా? అంటూ వైయస్ జగన్ సూటిగా ప్రశ్నించారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో వైయస్ జగన్ పోస్టు చేశారు.

**ఎక్స్ వేదికగా వైయస్ జగన్ ఏమన్నారంటే..**

నాకు వచ్చిన అర్జీ, దానికి సంబంధించిన విషయాలు విన్న తర్వాత ఈ ప్రభుత్వంపై నా కామెంట్ ఏంటంటే.., దేవుడు అంటే భక్తి, భయం ఉన్నది ఎవరికి? (3వ పేజీలో)

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్

### జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు





4లో

# మెగా ఉచిత వైద్య శిబిరం

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న కడప ఎమ్మెల్యే ఆర్ మాధవి రెడ్డి**



**కడప సిటీ, మేజర్‌న్యూస్:** అసోసియేషన్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కడప శాసనసభ్యులు ఆర్.మాధవి రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. నేను కడప నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో కార్పెంటర్స్‌డే సందర్భంగా కార్పెంటర్ అసోసియేషన్ వారు ఏర్పాటుచేసిన మెగా వైద్య శిబిరం, ఉచిత గుండె పరీక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి రెడ్డి , టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాస రెడ్డి గార్ల కలిసి ప్రారంభించడం జరిగింది. వడ్రంగి సంక్షేమ సంఘం వారు తమ సంఘంలోని సభ్యులు మరియు వారి కుటుంబ సభ్యుల కోసం ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు వారిని అభినందించడం జరిగింది. కార్యక్రమంలో హరి ప్రసాద్, డాక్టర్ సుధీర్ కుమార్ రెడ్డి, డాక్టర్ రఘునాథ్ రెడ్డి, డాక్టర్ నందన్ కుమార్ రెడ్డి, డాక్టర్ వారణాసి ప్రతాప్‌రెడ్డి, వీరభద్రం, మధుసూదన్, పవన్,వీర చారి, నరసింహులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరులో ఉద్రిక్తత!



మెంబర్ రాఘవరెడ్డి కార్యాలయంలోకి చేరుకునే సమయంలో టిడిపి వర్గీయులు అడ్డుకొని దాడికి యత్నించగా పోలీసులు అక్కడికి చేరుకొని అడ్డగించడంతో రాఘవ రెడ్డి పంచాయతీ కార్యాలయం లోకి వెళ్లారు. మరో వైసీపీ సభ్యుడు పంచాయతీ కార్యాలయానికి చేరుకున్నారు. తెదేపా కు చెందిన 6 మంది సభ్యులు కార్యాలయంలో వున్నారు. వైసీపీ వార్డు మెంబర్స్ ఇద్దరే చేరుకోగా 12.30 గంటల తర్వాత ఎన్నిక నేటికి వాయిదా వేస్తున్నట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు. కాగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పీ పుతి భావన, సిఐలు బాలమద్దిలేటి, రామకృష్ణారెడ్డి, గోవింద రెడ్డి గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# మహిళపై దాడి




**పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని ఉలిమెళ్ళ ఎస్సీ కాలనీకి చెందిన అంకాలమ్మ భర్త గంగులయ్య పై రమేష్, అతని భార్య తీవ్రంగా కొట్టి దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన అంకాలమ్మ భార్య భర్త రమేష్ పోలీసులకు కంప్లైంట్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న రమేషు మరో ఇద్దరు వ్యక్తులు నాపైనే పోలీసులకు కంప్లైంట్ చేస్తావా నీ అంత చూస్తామంటూ బెదిరించాడు. ప్రస్తుతం అంకాలమ్మ ఆరోగ్యం సరిగా లేకపోవడంతో పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా గంగులయ్య మాట్లాడుతూ పోలీసులు ఈ దాడి పై స్పందించి మాకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

# జడ్పీ పీఠం వైసీపీదే!

(మొదటి పేజీ తరువాయి)

కడప జిల్లా జడ్పీ చైర్మన్‌గా వైయస్సార్సీపీ బ్రహ్మంగారి మఠం జడ్పిటిసి సభ్యులు రామగోవిందరెడ్డి ఎన్నికయ్యారు. గురువారం జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎన్నిక ప్రత్యేక సమావేశం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి నేతృత్వంలో నిర్వహించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ ఓబులమ్మ పాల్గొన్నారు. ముందుగా జడ్పీ చైర్మన్ ఎన్నికల అధికారిగా వ్యవహరించిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి కడప జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పదవికి అభ్యర్థిని ప్రతిపాదించాలని జెడ్పీటీసీ సభ్యులను కోరడంతో.. పోరుమామిళ్ల జడ్పీటీసీ సభ్యులు ముత్యాల ప్రసాద్ చెన్నయ్య మాట్లాడుతూ బ్రహ్మంగారిమఠం జడ్పీటీసీ సభ్యులు ముత్యాల రామగోవింద రెడ్డి పేరును ప్రతిపాదించారు. అనంతరం వేముల జడ్పీటీసీ కోకటం వెంకట బయపురెడ్డి మాట్లాడుతూ రామగోవిందరెడ్డి అభ్యర్థిత్వాన్ని బలపరిచారు. తదుపరి ఏ ఒక్క అభ్యర్థి పేరును కూడా జడ్పీటీసీలు ప్రతిపాదించకపోవడం, చైర్మన్ ఎంపికకు సరిపడా సభ్యుల కోరం ఉండడంతో.. బి.మఠం మండలానికి చెందిన ముత్యాల రామగోవిందారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఎన్నికైనట్లు జిల్లా ఎన్నికల అధికారి ప్రకటించారు. అనంతరం వైఎస్ఆర్ కడప జిల్లా పరిషత్ చైర్మన్‌గా ముత్యాల రామగోవింద రెడ్డితో జిల్లా కలెక్టర్ ప్రమాణ స్వీకారం చేయించారు. రామగోవిందరెడ్డి అనే నేను శాసనం, రాజ్యాంగం పట్ల శ్రద్ధతో స్వీకరించబోవు బాధ్యతలను సత్యనిష్టతో భగవంతుని సాక్షి గా నిర్వహిస్తానని, జడ్పీ చైర్మన్‌గా ఎన్నికైన ముత్యాల రామ గోవిందరెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆయనకు ధృవీకరణ పత్రాన్ని అందజేశారు. కాగా, బ్రహ్మంగారిమఠం మండల జెడ్పీటీసీ సభ్యుడు ముత్యాల రామగోవిందురెడ్డిని వైఎస్సార్సీపీ చైర్మన్ అభ్యర్థిగా ఆపార్టీ ప్రకటించింది. రెండు పర్యాయాలుగా బి.మఠం జెడ్పీటీసీగా ఆయన ప్రాతినిథ్యం వహిస్తున్నారు. పార్టీ అధినేత వైఎస్ జగన్ జిల్లా నేతలతో ప్రత్యేకంగా సమావేశమై రామగోవిందురెడ్డి అభ్యర్థిత్వాన్ని ఎంపిక చేశారు. ఆమేరకు ఆయన గురువారం ఉదయం 10 గంటలకు రామగోవిందరెడ్డి జడ్పీ సీఈఓ ఓబులమ్మకు చైర్మన్ స్థానం సంకోసం తన నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఆయన వెంట కడప పార్లమెంటు సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి, వైసీపీ జిల్లా అధ్యక్షులు పి రవీంద్రనాథ్ రెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, ఎమ్మెల్సీలు ఆర్.వి రమేష్ యాదవ్, యంవి.రామచంద్రారెడ్డి, డిసీ గోవింద రెడ్డి, జడ్పీ వైస్‌చైర్మన్ బాలయ్యతో పాటు పలువురు జడ్పీటీసీలు ఉన్నారు. జిల్లాలో మొత్తం 50 మంది జెడ్పీటీసీ సభ్యులుండగా ఇందులో పులివెందుల జడ్పీటీసీ, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాలు ఖాళీ ఏర్పడగా ప్రస్తుతం జిల్లా పరిషత్‌లో 48 మంది జెడ్పీటీసీ సభ్యులున్నారు. వారిలో గోపవరం మండల జడ్పీటీసీ జయరామిరెడ్డి మాత్రమే తెలుగుదేశం పార్టీ నుంచి ఎన్నికయ్యారు. మిగతా అందరూ వైసీపీ నుంచి ఎన్నికైన జెడ్పీటీసీ సభ్యులే. అయితే సార్వత్రిక ఎన్నికల ముందు ఒకరు బీజేపీలో, మరో ఐదుగురు టీడీపీలో చేరారు. మిగిలిన జడ్పీటీసీలు అంతా వైసీపీ వారే కావడంతో చైర్మన్ ఎన్నిక లాంఛనప్రాయంగా ముగిసింది. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన చైర్మన్‌ను కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, ఎంపీ అవినాష్‌రెడ్డితో పాటు ఎమ్మెల్యేలు డాక్టర్ దాసరి సుధా, ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, ఎమ్మెల్సీలు రామచంద్రారెడ్డి, రమేష్ యాదవ్,




గోవిందరెడ్డి, జడ్పీ సీఈఓ ఓబుళమ్మలు అభినందించారు.

**టీడీపీ ప్రజాప్రతినిధులంతా గైర్హాజర్..**

జిల్లా పరిషత్ చైర్మన్ ఎన్నికకు టీడీపీ పూర్తిగా దూరంగా ఉండిపోయింది. సంఖ్యాబలం లేని కారణంగా ప్రజాతీర్పుకు గౌరవించి చైర్మన్ ఎన్నికలో పోటీలో లేమంటూ టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఆర్ శ్రీనివాసులరెడ్డి ఇదివరకే ప్రకటించారు. దీంతో టీడీపీ, బీజేపీ ఎమ్మెల్యేలు ఎవరూ హాజరుకాలేదు. అదేవిధంగా ఎన్నికలకు ముందు టీడీపీలో చేరిన సభ్యులు సైతం సమావేశానికి గైర్హాజరయ్యారు. ఎన్నికలను నిలుపుదల చేయాలంటూ హైకోర్టును ఆశ్రయించిన టీడీపీ జడ్పీటీసీ జయరామిరెడ్డి కూడా సమావేశానికి దూరంగా వున్నట్లు తెలుస్తోంది. కాగా, రాష్ట్ర ఎన్నికల కమీషన్ షెడ్యూలు ప్రకారం చైర్మన్ ఎన్నిక ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తయింది. ఆమేరకు జడ్పీ సీఈఓ ఓబుళమ్మ, డిప్యూటీ సీఈఓ మైథిలీ ఆధ్వర్యంలో అధికారులు ఏర్పాట్లు చేశారు. జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ యంత్రాంగం జడ్పీ పరిసర ప్రాంతాల్లో గట్టి బందోబస్తును ఏర్పాటు చేసింది. ప్రత్యేక భారీకేడ్లు ఏర్పాటు చేసి కేవలం జడ్పీటీసీలను, ఇతర ముఖ్యనేతలను మాత్రమే లోపలకి అనుమతించారు.

**నమ్మకాని నిలబెట్టుకుంటా!.. జడ్పీ చైర్మన్ రామగోవింద రెడ్డి**



వైసీపీ అధినేత వైయస్ జగన్ తనకు జడ్పీ చైర్మన్‌గా అవకాశం ఇచ్చారు. జడ్పీటీసీలందరూ నాపై నమ్మకంతో నన్ను ఎన్నుకున్నారు. నాపై ఉంచిన నమ్మకాన్ని నిలిబెట్టుకుంటానని, ఆదర్శంగా పని చేస్తానని జడ్పీ చైర్మన్‌గా ఎన్నికైన ముత్యాల రామగోవిందరెడ్డి తెలిపారు. జడ్పీ చైర్మన్‌గా ఎన్నికైన అనంతరం ఆయన మాట్లాడుతూ తనపై వైయస్ జగన్, కడప ఎంపీ అవినాష్ రెడ్డి ప్రత్యేక అభిమానంతో చైర్మన్ అభ్యర్థిగా ఎంపిక చేయడం ఆనందంగా వుందన్నారు. జడ్పీటీసీలు అందరు తనను బలపరిచి ఎన్నుకున్నారని చెప్పారు. జడ్పీటీసీలు ప్రలోభాలకు లొంగారని కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని అందులో వాస్తవం లేదన్నారు. జిల్లా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. త్వరలోనే జడ్పీటీసీలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి తాగునీటి ఎద్దడిని నివారించేందుకు చర్యలు తీసుకుంటామని, జడ్పీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతంగా పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తామని రామగోవిందరెడ్డి చెప్పారు.

# మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డికి.. ఝలక్

(మొదటి పేజీ తరువాయి)


ఖాజీపేట వైస్ ఎంపీపీ-2గా ఇదివరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఖాజీపేట ఎంపీటీసీ3 సభ్యుడు దుగ్గిరెడ్డి చంద్ర భాస్కర్ రెడ్డి ఉండేవారు కానీ శాసనసభ ఎన్నికల ముందు ఆయన తన వైస్ ఎంపీపీ స్థానానికి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. దీనితో ఆస్థానం అలాగే ఖాళీగా ఉంది .బుధవారం నాడు ఖాళీగా ఉన్న వైస్ ఎంపీపీ 2 స్థానానికి ఎన్నిక జరిగింది. ఖాజీపేట మండలంలో మొత్తం 14 ఎంపీటీసీ స్థానాలు ఉండగా అందరూ వైకాపా వారు గెలుపొందారు . శాసనసభ ఎన్నికల్లో అందులో ఇద్దరు తెదేపా లోకి ఒకరు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఒకరు రాజీనామా చేశారు. దీంతో మొత్తం మీద వైకాపా కి 11మంది ఎంపిటిసి లు తెదేపా కి ఇద్దరు కాంగ్రెస్ పార్టీకి ఒక్కరు ఎంపీటీసీ ల సంఖ్యాబలం ఉంది. వైకాపాకు ఉన్న సంఖ్యాబలం దృష్ట్యా వైస్ ఎంపీపీ ఎన్నిక ఆ పార్టీకి లాంచనప్రాయమే కావాల్సి ఉంది. కానీ అసలు కథ ఇక్కడే మొదలైంది. సాధారణ ఎన్నికలు ముగిసినప్పటినుండీ మాజీ శాసనసభ్యులు రఘురామిరెడ్డి తీరుని నిరసిస్తూ వస్తున్న ఏపీఐఐసీ మాజీ డైరెక్టర్ దుగ్గిరెడ్డీ గంగాధర్ రెడ్డి తన సొంతమండలం ఖాజిపేటలో రఘురామునికి చెక్ పెట్టేలా వ్యవహరించారు. కార్యకర్తలను పట్టించుకొనీ, నాయకులను గాలికి వదిలేసిన మాజీ ఎమ్మెల్యే తీరును నిరసిస్తూనే పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ పార్టీ కేడర్ ని చెదరనీయకుండా చూసుకుంటూ ముఖ్యంగా తన వర్గాన్ని కాపాడుకుంటున్న గంగాధర్ రెడ్డి వైస్ ఎంపీపీ స్థానాన్ని తన వర్గానికి చెందేలా పావులు కదిపారు. మొదటగా పార్టీకి వీర విధేయునిగా సేవలందిస్తూ పార్టీకి అహర్నిశలూ కృషి చేసిన ముత్తులూరు పాడు బాబు రెడ్డి వైస్ ఎంపీపీ స్థానాన్ని ఆశించారు. కానీ రఘురామిరెడ్డి వైకాపా తరపున రావులపల్లి ఎంపిటిసి అభ్యర్థి కనపర్తి సుబ్బారెడ్డిని పోటీలో నిలిపారు. దీంతో ఆయనకు ధీటుగా గంగాధర్ రెడ్డి పార్టీకి తన సొంత సొమ్ములు సైతం ఖర్చు పెట్టుకుని సేవచేస్తున్న ముత్తులూరుపాడు బాబు రెడ్డి భార్య ఎంపీటీసీ ముమ్మడి స్వప్న ని ఇండిపెండెంట్ అభ్యర్థిగా రంగంలోకి దింపారు. దీంతో ఎన్నిక అనివార్యమైంది. ఎన్నికలో మొత్తం 11 మంది సభ్యులు పాల్గొనగా వైకాపా అభ్యర్థికి ముగ్గురి మద్దతు మాత్రమే లభించింది. గంగాధర్ రెడ్డి బలపరచిన ఇండిపెండెంట్ అభ్యర్థి ముమ్మడి స్వప్న కి 5మంది సభ్యుల మద్దతు లభించింది . తెలుగుదేశం పార్టీ సభ్యులు ఎవరికీ మద్దతు తెలుపలేదు. దీంతో ఎక్కువమంది సభ్యుల మద్దతు పొందిన ముమ్మడి స్వప్న ని వైస్ ఎంపీపీగా గెలుపొందినట్లు ఎన్నికల ప్రొసీడింగ్ ఆఫీసర్ ప్రకటించారు. దీంతో గత రెండురోజుల నుండి కొనసాగుతున్న సస్పెన్స్ కి తెరపడడంతో దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డి శిబిరంలో ఆనందం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ ముమ్మడి స్వప్న మాట్లాడుతూ తన ఎన్నిక కి ప్రత్యక్షంగా పరోక్షంగా కారణమైన ప్రతి ఒక్క నాయకునికి సభ్యునికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ఎన్నిక కాజీపేట మండలం మొత్తం మీదనే కాకుండా కడప జిల్లాలో సైతం చర్చనీయాంశంగా మారింది. గతంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏపీఐఐసీ మాజీ డైరెక్టర్ దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డి ఖాజీపేట మండలంలో తన వర్గం వారిని గెలిపించుకొని మండలంలో తన పట్టును నిరూపించుకోవడం గురించి సైతం ప్రజలు మరోమారు గుర్తుచేసుకుని మాట్లాడుకోవటం విశేషం.

## ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళిక శిక్షణపై



**కడప, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్ కడప జిల్లాలో ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళిక 2025పై మూడురోజుల జిల్లా స్థాయి శిక్షణ కొనసాగుతోంది. ఈ శిక్షణను ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం, రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కార్యాలయంలో నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణలో వైఎస్ఆర్ కడప జిల్లాకు చెందిన 5వ బ్యాచ్ ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి ఖరీఫ్ సీజన్‌లో ప్రకృతి వ్యవసాయ విధానాలను సమర్థవంతంగా అమలు చేయడానికి అవసరమైన నైపుణ్యాలను అందిస్తున్నారు. ముఖ్యంగా, ప్రకృతి వ్యవసాయ విధానాలు, ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్, 365 డేస్ గ్రీన్ కవర్, స్వయం సహాయ సంఘాల ద్వారా రైతుల సాధికారత, కెఏపి 2025 మూడో దశ అమలువంటి అంశాలపై సమగ్రంగా శిక్షణ ఇవ్వబడుతోంది. ప్రకృతి వ్యవసాయాన్ని విస్తృతంగా ప్రోత్సహించడంలో ఈ శిక్షణ కీలక పాత్ర పోషిస్తోంది. జిల్లాలోని వ్యవసాయ సిబ్బందికి అవసరమైన మార్గదర్శకాలు అందించడంతో పాటు, మట్టి ఆరోగ్యాన్ని మెరుగుపరిచే విధానాలను అమలు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించారు. రెండవ రోజుహార్టికల్చర్ అధికారి సిందూరి గారుహాజరైహార్టికల్చర్ శాఖ ద్వారా అందించబడుతున్న వివిధ రకాల సబ్సిడీలగురించి అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయ విధానాలను అభినందిస్తూ, వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఈ శిక్షణలోజిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎస్.వి. ప్రవీణ్ కుమార్, అదనపు డీపీయం వసంత కుమారి, %యూరాజచీఖీ% జిల్లా సిబ్బందిపాల్గొన్నారు. మట్టి ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, రైతుల ఆదాయాన్ని పెంచడం, మరియు ప్రకృతి వ్యవసాయాన్ని సమగ్రంగా అమలు చేయడం వంటి అంశాలపై వారు వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరింత సమర్థంగా వ్యవసాయ విధానాలను అమలు చేయడానికి అవసరమైన అవగాహనను పొందుతున్నారు.

## జడ్పీ చైర్మన్ రామగోవిందరెడ్డి రెడ్డికి అభినందనలు వెల్లువ



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** కడప జిల్లా నూతన జడ్పీ చైర్మన్‌గా ముత్యాల రామ గోవింద రెడ్డి ఎన్నిక కావడంపై బ్రహ్మంగారిమఠం మండల అధ్యక్షులు సి. వీరనారాయణరెడ్డి జిల్లా పరిషత్ లో ఆయన కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే బ్రహ్మంగారిమఠం మండలం నుంచి వైఎస్ఆర్సిపి నాయకులు, ఎంపీటీసీలు సర్పంచులు, ఆయన అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఆయనకు అభినందనలు తెలిపి సన్మానించి పూల బొకేలను అందించారు. అనంతరం జడ్పీ చైర్మన్ రామ గోవింద్ రెడ్డి మాట్లాడుతూ నాకు ఈ పదవి రావడానికి కారణమైన వైఎస్ కుటుంబానికి , ఎంపీ అవినాష్ రెడ్డికి మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి కుటుంబానికి తమ కుటుంబం రుణపడి ఉంటుందని ఆయన అన్నారు.

## ప్రవీణ్‌కు నివాళులర్పించిన సిఎస్ఐ యూత్




**జమ్మలమడుగు, మేజర్‌న్యూస్:** రాజమండ్రి లో అనుమానాస్పదంగా మరణించిన కీ.శే. పాస్టర్ ప్రవీణ్ పగడాల కు జమ్మలమడుగు లో క్రైస్తవ ఐక్య వేదిక ఘనంగా నివాళులు అర్పించారు. పాస్టర్ గా సేవలందించిన ప్రవీణు ఎంతోమందిని సేవకై నడిపించారాని థామస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సి ఎస్ ఐ సంఘ గురువు రెవ.థామస్ బాబు మాట్లాడుతూ ప్రవీణ్ కుటుంబానికి దేవుడు ఆదరణ కలిగించు లాగున అందరు ప్రార్థించాలని అలాగే ఈ అనుమానస్పద మృతి పై ప్రభుత్వం త్వరగా వాస్తవాలు బయటపెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు ప్రాంతంలోని దైవ సేవకులు మరియు యవ్వనస్తులు చిన్నా ,అజయ్ ,విజయ్ ,ఫిలిప్ ,ధీరజ్ వినిల్ ,వంశి మరియు రెవ.బత్తుల ప్రవీణ్ మొదలగు వారు పాల్గొన్నారు.

## ఆరుగురు జూదరులు అరెస్ట్

ముద్దనూరు మేజర్‌న్యూస్: ముద్దనూరు మండలంలోని చిన్న దుద్యాల గ్రామ సమీపంలో కంప చెట్ల వద్ద జూదం ఆడుతున్న ఆరు మంది వ్యక్తులను అరెస్ట్ చేసి వీరి వద్ద నుండి రూ.4740- నగదును, స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ముద్దనూరు ఎస్సై మైనుద్దీన్ తెలిపారు.


## ఘనంగా రామ్ చరణ్ పుట్టిన రోజు వేడుకలు

### జనసేన పార్టీ నేత డా.. దాసరి రవిశంకర్



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత డా.. దాసరి రవిశంకర్ ఆద్వర్యంలో గురువారం స్థానిక వేంపల్లి పట్టణంలోని మెగాస్టార్ చిరంజీవి తనయుడు సినీ హీరో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ తన తండ్రి చిరంజీవి ఒక ఆశయానికి తోడ్పాటుగా, ప్రయత్నానికి మద్దతుగా, ఆశయ సాధన కు కార్యకర్తగా, బాబాయ్ కి తగ్గ వారసుడిగా, గొప్ప వ్యక్తిత్వం కలిగిన వాడిని చెప్పారు. మెగాభిమానులను గర్వపడేలా చేస్తున్న గ్లోబల్ స్టార్ కొణిదెల రామ్ చరణ్ కు హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా కేక్ కట్ చేసి అందరికీ పండ్లు కేక్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉదయ్ కిరణ్, రమేష్ కుమార్ రెడ్డి, నారాయణ, చెన్నకృష్ణ రెడ్డి, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## కోగటం ఉపసర్పంచ్ ఏకగ్రీవం



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** కమలాపురం మండల పరిధిలోని కోగటం గ్రామపంచాయతీ నందు ఉప సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకోబడిందని ఈవోపీఆర్డీ కెజియ తెలిపారు గురువారం ఆయనే మాట్లాడుతూ ఎన్నికల కమిషనర్ ఆదేశాల ప్రకారం కోగటం గ్రామంలో ఉపసర్పంచ్ ఎన్నిక గురువారం సర్పంచి అధ్యక్షతన నిర్వహించామన్నారు అయితే ఇక్కడ కనపర్తి రమణమ్మ అనే మహిళ తప్ప మరెవరు ఉప సర్పంచ్‌గా నామినేషన్ వేయలేదు. ఈ ఎన్నికలలో సభ్యులు అందరూ కలిసి కనపర్తి రవణమ్మని ఏకగ్రీవంగా ఎన్నుకోనరని ఆమె తెలిపారు అయితే ఈ గ్రామంలో పోటీ లేకపోవడంతో కనపర్తి రమణమ్మ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు గ్రామస్తులు తెలిపారు.

## సకల మానవ శ్రేయస్సు కోరే గ్రంథం భగవద్గీత



**చాపాడు, మేజర్‌న్యూస్ :** సకల మానవ శ్రేయస్సు కోరే గ్రంథం భగవద్గీత అని, జీవితానికి చైతన్య గీత భగవద్గీత అని, సర్వులకు ధర్మాన్ని బోధించిన గ్రంథం భగవద్గీత అని, భగవద్గీత అంటే భగవంతుని హృదయమని భగవద్గీతను పట్టుకుంటే జీవితం ధన్యమని ఉపన్యాసకులు చాపాటి వెంకటసుబ్బారెడ్డి అన్నారు. చాపాడు మండలం సీతారామపురం గ్రామం రామాలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం ధార్మిక కార్యక్రమాలలో భాగంగా భగవద్గీత అనే అంశంపై ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమం ప్రోగ్రాం అసిస్టెంట్ గోపిబాబు పర్యవేక్షణలో జరిగింది. ఈ కార్యక్రమం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాశినాయన క్షేత్రంలో కూల్చివేతలు

(మొదటి పేజీ తరువాయి)

ఎవరి హయాంలో ఆధ్యాత్మిక శోభ విలసిల్లింది? ఎవరి హయాంలో హైందవ ధర్మాన్ని పరిరక్షించారు? కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రసిద్ధ కాశినాయన క్షేత్రంలో కూల్చివేతలు, రాష్ట్రంలో ఆలయాలపైన, హిందూ ధర్మంపై జరుగుతున్న దాడులకు ప్రత్యక్ష సాక్ష్యాలు కావా? అటవీ ప్రాంతంలో ఉన్న కాశినాయన క్షేత్రంలో నిర్మాణాల నిలిపివేత, వాటి తొలగింపుపై ఆగస్టు7, 2023న కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖ ఆదేశాలు ఇచ్చినా, ఆ క్షేత్ర పరిరక్షణకు మా ప్రభుత్వం నడుంబిగించిన మాట వాస్తవం కాదా? అదే నెల ఆగస్టు 18, 2023న అప్పటి కేంద్ర అటవీశాఖ మంత్రి భూపేంద్ర యాదవ్‌గారికి ముఖ్యమంత్రి హోదాలో నేనే స్వయంగా లేఖరాసి కాశినాయన క్షేత్రం ఉన్న 12.98 హెక్టార్ల భూమిని అటవీశాఖ నుంచి మినహాయించాలని, ఆ క్షేత్రానికి రిజర్వ్ చేయాలని, దీనికోసం ఎలాంటి పరిహారం కోరినా, ఎలాంటి ఆంక్షలను విధించినా తు.చ.తప్పక పాటిస్తామని లేఖలో చాలా స్పష్టంగా చెప్పాం. మా ప్రయత్నాలతో కేంద్రం తన చర్యలను నిలుపుదల చేసింది. మా ఐదేళ్ల పాలనలో కాశినాయన క్షేత్రానికి వ్యతిరేకంగా ఎవ్వరూ ఒక్క చర్యకూడా తీసుకోలేదు. ఆలయాలపట్ల, ఆధ్యాత్మిక కేంద్రాల పరిరక్షణపట్ల మాకున్న చిత్తశుద్ధికి నిదర్శనం ఇది. మరోవైపు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 6 నెలల నుంచే ఇదే కాశినాయన క్షేత్రంలో ఏం జరిగిందో రాష్ట్రం అంతా చూస్తోంది. ఒక ప్రసిద్ధ క్షేత్రంపై బుల్డోజర్లు నడిపి కిరాతకంగా, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో, కలెక్టర్ ఆదేశాలతో, ఆర్డీఓ పర్యవేక్షణలో కూల్చివేస్తూ వచ్చారు. చంద్రబాబు ఆదేశాలమేరకు, డిప్యూటీ సీఎం పర్యవేక్షణలో ఉన్న తన పర్యావరణ, అటవీశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఇచ్చిన కూల్చివేత ఉత్తర్వులతో హిందూ ధర్మంపైన, ఆధ్యాత్మిక క్షేత్రాలపైన అధికార అహంకారంతో దాడిచేశారు. ఇవిగో ఆధారాలు, ఏమిటీ మీ సమాధానం? తామే ఉత్తర్వులిచ్చి, తమ చేతులతోనే కాశినాయన క్షేత్రాన్ని కూల్చేసి, వాతలు పెట్టి, వెన్నపూసిన మాదిరిగా ఇప్పుడు మాటలు చెప్తున్నారు.

వీళ్ల తీరే అంత? ఈ ప్రభుత్వం వచ్చాకే వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రతిష్టను దిగజారుస్తూ జరిగిన తిరుమల లడ్డూ దుష్ప్రచార వ్యవహారమైనా, టీటీడీ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా తొక్కిసలాటలో భక్తులు మరణించిన ఘటన విషయంలోనైనా, ఇప్పుడు కాశినాయన క్షేత్రంలో గుడి కూల్చివేతలైనా.. ఇలా ఏదైనా అంతే. ఆలయాలపై వివిధ రూపాల్లో దాడులు చేసేదీ వీళ్లే, అబద్ధాలను ప్రచారం చేసేదీ వీళ్లే, మళ్లీ ధర్మ పరిరక్షకులుగా తమనుతాము చిత్రీకరించుకునేది వీళ్లే. ఒకరు ఆదేశిస్తారు, మరొకరు పర్యవేక్షిస్తారు. సనాతన వాదిగా చెప్పుకుంటూ కాశీనాయన క్షేత్రంలో కూటమి ప్రభుత్వం చేసిన దారుణాలకు బాధ్యత వహించాల్సిన, అటవీశాఖను చూస్తున్న డిప్యూటీ సీఎం, తన శాఖ పరిధిలోనే జరిగిన ఈ కూల్చివేతలపై ఇప్పటివరకూ ఒక్క మాటకూడా మాట్లాడలేదు. ఇలాంటి వీరికి హిందూ ధర్మంపైన, ఆలయాల పరిరక్షణపైనా మాట్లాడే హక్కు ఉందా? అంటూ ప్రశ్నించారు.

## ఏప్రిల్ 1 నుంచి జనవిజ్ఞాన వేదిక ఫ్రీ పాలీసెట్ కోచింగ్



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: పాలీసెట్ 2025 ప్రవేశ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ అందిస్తున్నదని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ తవ్వా సురేష్, జిల్లా గౌరవ సలహాదారులు వై. గోపినాథరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి సునీత తెలిపారు. గురువారం వారు ఈ విషయమై ఫ్రీ పాలీసెట్ పోస్టర్ ను జెవివి కార్యాలయం నందు విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ పదవ తరగతి పూర్తి అయిన విద్యార్థులు ఉచిత పాలీసెట్ కోచింగ్ ను నందిని క్లాత్ మార్కెట్లో గల జెవివి ఆఫీస్ నందు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఉంటుందని, కోచింగ్ తీసుకోదలచిన వారు 9705333305 కు ఫోన్ చేసి రిజిస్టర్ చేసుకోవాలని వివరించారు. పాలీసెట్ 2025 పరీక్ష ఏప్రిల్ 30 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర సాంకేతిక విద్య శిక్షణా మండలి నిర్వహిస్తోందని తెలిపారు. ఏప్రిల్ 15 వరకు దరఖాస్తు చేసుకోవడానికి గడువు ఉందని వారు తెలియజేసారు. గత సంవత్సరం ఇచ్చిన ఉచిత పాలీసెట్ కోచింగ్ లో 406, 2094, 4460, 5372, 5567, 7217, 9108 ర్యాంకులతో పాటు ఎన్నో మంచి ర్యాంకులు సాధించారని తెలిపారు. అదే క్రమంలో ఈ సంవత్సరం కూడా కోచింగ్ ఇవ్వనున్నట్లు తెలియజేసారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో జెవివి జిల్లా నాయకులు నంగా రాజేష్, బి సి సంక్షేమ సంఘం జనరల్ సెక్రటరీ వెంకటకృష్ణ యాదవ్, టి. పుల్లయ్య, వై. వి. బ్రహ్మయ్య, జెవివి విద్యార్థులు రాకేష్, శివమ్మ, గాయత్రి, అయేషా పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్



**కడప ప్రతినిధి- మేజర్‌న్యూస్:** పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఉమేష్ చంద్ర కళ్యాణ మండపంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి హాజరవ్వగా,డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు. జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఇమ్రాన్ షేక్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి మాట్లాడుతూ...పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు నియమ నిబంధనలతో ఉపవాసదీక్షల్లో పాల్గొంటారని అన్నారు. పవిత్రమైన రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేయడం ఎంతో పుణ్య కార్యమని అభినందనీయం అన్నారు. కులమతాలకు అతీతంగా కడప నగరం మత సామరస్యానికి ప్రతీక అని అన్నారు. పవిత్ర దైవారాధనకు, ధార్మిక చింతనకు, దైవభక్తికి క్రమశిక్షణకు, దాతృత్వానికి రంజాన్ మాసం ఆలవాలం అన్నారు. మనిషి సత్ప్రవర్తనలో నడవడానికి.. రంజాన్ ఉపవాసాలు ఉపకరిస్తాయన్నారు. సర్వమతాల సారం ఒక్కటేనని, ఉపవాస దీక్షలు ఆరాధన ప్రార్థనలు మనుషుల్లో ప్రేమ, సోదరభావం, మానవత్వం వంటి సద్గుణాలను పెంపొందించడమే రంజాన్ ఉపవాసాల ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. తొలుత రంజాన్ ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉప వాస దీక్ష విరమించారు. అనంతరం ముస్లిం సోదరులు సామూహిక నమాజ్ పార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రెసిడెంట్,పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులరెడ్డి, టిడిపి రాష్ట్ర సమన్వయ కార్యదర్శిలు గోవర్ధన్ రెడ్డి, హరి ప్రసాద్, జిల్లా మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ జిలాని భాష, టౌన్ మైనార్టీతో ఖాజా, టిడిపి జిల్లా సీనియర్ నాయకులు అమీర్ బాబు, టౌన్ మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ మన్సూర్ అలీ ఖాన్, కార్పొరేటర్లు జఫ్రుళ్ళ, సూర్యనారాయణ,మత గురువులు, ముస్లిం ప్రముఖులు,మైనారిటీ నాయకులు, టిడిపి నాయకులు అబుల్లా, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని టిటిసి 42 రోజుల వేసవి ట్రైనింగ్ కోర్సుకు దరఖాస్తులు



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని టిటిసి పరీక్ష నిమిత్తం ట్రైనింగ్ కోర్సుకు విశాఖపట్నం, కాకినాడ, గుంటూరు, కడప, అనంతపురంలో తేది: మే 5వ తేది నుండి జూన్ 11వరకు జరుగుతుందని, ఆన్లైన్ అప్లికేషన్ తేది ఏప్రిల్ 3వ తేదీ నుండి 25వ తేదీ వరకు ప్రభుత్వ పరీక్షల కార్యాలయ వెబ్సైట్ నందు అందుబాటులో ఉండును ఆన్లైన్ అప్లికేషన్ కు చివరి తేదీ ఏప్రిల్ 25వ తేదీ వరకు స్వీకరిస్తామన్నారు. ఆన్లైన్ అప్లికేషన్ ముగించబడిన తరువాత ఎటువంటి అభ్యర్ధనలు అంగీకరించబడవు మరియు ఎటువంటి ఆఫ్ లైన్ అప్లికేషన్‌లు అంగీకరించబడవు. తేది మే 05 నాటికి 18 సంవత్సరాలు విండినవారు 45 సంవత్సరాలలోపు వయసు ఉండి కింద చెప్పబడిన అర్హతలలో ఏదో ఒకటి కలిగిన అభ్యర్థులు మాత్రమే అర్హులు, 10 వ తరగతి పాస్ అయ్యి టి సి సి లోయర్ పూర్తి చేసి ఉండాలన్నారు. ఒకేషనల్ కోర్సు పూర్తి చేసి ఉండాలన్నారు. బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్, సర్టిఫికెట్ ఉండాలన్నారు. స్టేట్ బోర్డ్ ఆఫ టెక్నికల్, ట్రైనింగ్ (ఎస్‌బిటిఈటి) ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ గుర్తింపు కలిగిన ఐటిఐ ఇన్స్టిట్యూట్ వారు జారీ చేసిన నేషనల్ ట్రేడ్ సర్టిఫికేట్ కలిగి ఉండాలన్నారు. ఇండస్ట్రీ మరియు కామర్స్ డిపార్టుమెంటు వారు జారీ చేసిన లేదా ఇన్స్టిట్యూట్ ఆఫ్ నేషనల్ హ్యాండ్లూమ్ వీవింగ్ వారు జారీ చేసిన పాస్ సర్టిఫికేట్ కలిగె ఉండాలన్నారు. తెలుగు విశ్వ విద్యాలయం వారు జారీ చేసిన కర్నాటిక్ మ్యూజిక్ (జోకల్ లేదా వీణ లేదా! వయొలిన్) లలో డిప్లొమా సర్టిఫికేట్ కలిగి ఉండాలన్నారు. ఏదైనా విశ్వ విద్యాలయం నుండి బ్యాచిలర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్, సర్టిఫికేట్ కలిగి ఉండాలన్నారు. కావున ఈ కోర్సుకు అప్లై చేసుకొనదలచిన విద్యార్థులు 25-04-2025 లోపు అప్లై చేసుకొని జిల్లాకు సంబంధించిన జిల్లా విద్యాశాఖాధికారి కడప వారి కార్యాలయంలో అప్లికేషన్ ప్రింట్ తో పాటు విద్యార్హతలకు సంబంధించిన ధృవీకరణ పత్రాలు సబ్మిట్ చేయలన్నారు. మే 1వ తేదీన టిటిసి 42 రోజుల వేసవి టైనింగ్ కోర్సు, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, చెమ్మూమియాపేట, కడప నందు తరగతులకు హాజరు కావలసినదిగా జిల్లా విద్యాశాఖాధికారి, డాక్టర్ యస్ . షంషుద్దీన్ తెలియజేశారు.

## ప్రొద్దుటూరు ను ఎమ్మెల్యే అశాంతి వాతావరణంలోకి నెట్టాలనుకుంటున్నారా ..!

### మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు ను ఎమ్మెల్యే అశాంతి వాతావరణంలోకి నెట్టాలనుకుంటున్నారా అని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ గోపవరం పంచాయతీ ఉప సర్పంచి ఎన్నిక విషయంలో వరదరాజులరెడ్డి అతని వర్గీయులకు పదవి కట్టబెట్టేందుకు ప్రొద్దుటూరు ను అశాంతి వాతావరణంలోకి నెట్టడం సరి కాదన్నారు. గోపవరం పంచాయతీలో టిడిపి కి 6 మందికి టిడిపి వార్డు మెంబర్స్, వైసీపీ కి 14 మంది వున్నారని, కాగా గతంలో తమ ఒప్పందం ప్రకారం రెండున్నర సంవత్సరాల తరువాత ఉప సర్పంచి మార్పు అనివార్యమైందని, కాగా తాము ముందుగా పేర్కొన్న ఉప సర్పంచి అభ్యర్థి ప్రస్తుతం టిడిపిలో వుండటంతో తమ అభ్యర్థి నే కొనసాగించాలని యోచించామని, కానీ టిడిపి వారు తమ వార్డు మెంబర్స్ ను లోనికి రాకుండా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి వర్గీయులు అడ్డుకున్నారని, పలువురు వార్డు మెంబర్స్ కాని వారిని కూడా టిడిపి వారు లోనికి పంపి అప్రజాస్వామికంగా, దౌర్జన్యంగా వారి వర్గీయులను గెలిపించాలని చూశారని వివరించారు. తమ వార్డు మెంబర్స్ పై దాడి చేశారని తెలిపారు. కాగా వార్డు మెంబర్స్ ను గుర్తించాల్సిన సచివాలయ ఉద్యోగి మహేశ్వరి మాత్రం వార్డు మెంబర్స్ కాని వారిని గుర్తించారని, అదేవిధంగా రిటర్నింగ్ అధికారి ఈవోఆర్డీ రామాంజనేయ రెడ్డి ప్రజాస్వామ్యం ప్రకారం ఈ ఎన్నిక వాయిదా వేశారని వివరించారు. కాగా తమ సహనం, ఓర్పు కారణంగానే గొడవ జరగలేదని తెలిపారు. కాగా పోలీసులు అధికార పార్టీ కి తొత్తులుగా వ్యవహరించడం బాధాకరమన్నారు. తాము ఈ విషయమై ఎస్పీ ఈజీ అశోక్ కుమార్ ను కలిశామని నేడు మూడంచెల భద్రత మధ్య తమ వార్డు మెంబర్స్ ను లోనికి తీసుకెళ్తామని తెలిపారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గోపవరం సర్పంచి మోష, వార్డు మెంబర్స్ పాల్గొన్నారు.

## అనాధ పిల్లల చేత కేక్ కటింగ్ చేపించిన మెగా అభిమానులు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పద్మభూషణ్ మెగాస్టార్ పవర్ స్టార్ ఫ్రెండ్స్ సేవాసమితి మరియురాష్ట్ర రామ్ చరణ్ యువ శక్తి ఆధ్వర్యంలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన వారోత్సవాల సందర్భంగా గురువారం స్థానిక వాత్స ల్య అనాధ శరణాలయం నందు అనాధ పిల్లల చేత కేక్ కటింగ్ నిర్వహించారు. రామ్ చరణ్ ఆయు ఆరోగ్యంగాఉండాలని అ దేవుని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మెగా ఫ్యామిలీ అభిమానులు ప్రొద్దుటూరు పట్టణ చిరంజీవి యువత అధ్యక్షుడు రామారావు, మాట్లాడుతూ గత వారం రోజుల నుండి ప్రతిరోజు ఒక సేవా కార్యక్రమం చేస్తూ వచ్చినాము. అలాగే ముఖ్యంగా ఈ ఎండల కాలంలో మినరల్ వాటర్ ఎవరికైనా అవసరం ఉన్నది అంటే మాకు తెలియపరిస్తే మేము మినరల్ వాటర్ అందించామని వివరించారు. ఈ కార్యక్రమంలో మెగా అభిమానులు షరీఫ్(ట్రైర్లు), మధు చిరు రాయల్, చంద్ర, రాజు,బియ్యం కేశవ, జనసేన అడ్వకేట్ రమేష్, సాగర్, బాబూరావు, చిన్న, పల్లా రఘు, ఇమామ్, రాము, పాల్గొన్నారు.

## టిడిపి యువ నాయకులు బాబావలి ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** టిడిపి యువ నాయకులు బాబా వల్లి ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి చేతుల మీదుగా గురువారం 350 మందికి రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులు ప్రతి సంవత్సరం నిరుపేద కుటుంబాలకు సహాయ సహకారాలు అందించడం ఆనవాయితీగా వస్తోందన్నారు అందులో భాగంగా కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని అమృత నగర్ కు చెందిన టిడిపి యువ నాయకులు బాబావలి ప్రతి సంవత్సరం నిరుపేద కుటుంబాలకు పది రకాలైన నిత్యవసర వస్తువులను కలిపి కిట్టుగా ఏర్పాటు చేసి రంజాన్ తోఫా పేరుతో అందించడం ఆనవాయితీగా వస్తుందన్నారు అందులో భాగంగా గురువారం సుమారు 350 మంది నిరుపేదలకు మరియు పంచాయతీ పరిధిలోని పారిశుద్ధ్య కార్మికులకు తన చేతుల మీదుగా రంజాన్ తోఫా పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు ఈ సందర్భంగా బాబావలి కుటుంబ సభ్యులకు అల్లా దయ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కమాల్, ఖాదర్బాషా, బాబావలి తండ్రి ఖాదర్బాషా, రియాజ్ , మహమ్మద్ బాబా, గౌస్, గైబుసా ఇమామ్ వంశీ సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్పీ కార్యాలయాన్ని అకస్మిత తనిఖీ చేసిన ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్



**జమ్మలమడుగు, మేజర్‌న్యూస్:** జమ్మలమడుగు డి.ఎస్పీ కార్యాలయం, జమ్మలమడుగు అర్బన్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ గురువారం సాయంత్రం ఆకస్మిక తనిఖీ చేశారు.ఉమెన్ హెల్ప్ డెస్క్ ను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.డి.ఎస్పీ కార్యాలయ, అర్బన్ స్టేషన్ పరిసరాలు పరిశీలించారు. ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పెండింగ్ కేసులు త్వరగా విచారించి పరిష్కరించాలన్నారు. రికార్డులు అప్ డేట్ చేసుకోవాలని ఆదేశించారు. సిబ్బందితో మాట్లాడి వారికి కేటాయించిన విధుల గురించి తెలుసుకున్నారు.సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.సబ్ డివిజన్ పరిధిలో దొంగతనాలు,ఇతర నేరాలు జరగకుండా పగలు,రాత్రి ముమ్మరంగా గస్తీ నిర్వహించాలని డి.ఎస్పీ వెంకటేశ్వర రావు ను ఆదేశించారు.నేరాల గురించి అడిగి తెలుసుకున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు వచ్చే ఫిర్యాదులపై సత్వరం స్పందించి క్షుణ్ణంగా విచారణ జరిపి నిర్దిష్ట సమయంలో పరిష్కరించాలని ఆదేశించారు. ఫిర్యాదుదారులతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలన్నారు. అర్బన్ పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది విధు లను గురించి జిల్లా ఎస్.పి అడిగి తెలుసుకున్నారు.వృత్తి పరమైన సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, పరిశీలించి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను(బ్లాక్ స్పాట్స్) గుర్తించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.పాత నేరస్థులు, సస్పెక్ట్ ల కార్యకలాపాలపై నిఘా ఉంచాలన్నారు.విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా గ్రామాలకు వెళ్లి ప్రజల తో ముఖాముఖి మాట్లాడి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేసి ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని ఆదేశించారు.గ్రామాల్లో నైట్ హాల్ట్ చేయాలని ఆదేశించారు.అసాంఘిక కార్యకలాపాలైన మట్కా, క్రికెట్ బెట్టింగ్,గ్యాంబ్లింగ్ తదితర నేరాలు జరగకుండా గట్టిగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లా ఎస్.పి వెంట జమ్మలమడుగు డి.ఎస్పీ వెంకటేశ్వర రావు, జమ్మలమడుగు అర్బన్ సి.ఐ ఎస్.లింగప్ప, సీఐ సీఐ గోపాల్ రెడ్డి, అర్బన్ మరియు రూరల్ ఎస్సైలు, కానిస్టేబుల్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గండి క్షేత్రంలో అంజన్న హుండీ లెక్కింపు



చక్రాయపేట మేజర్ న్యూస్ రాయలసీమ జిల్లాల్లో పవిత్ర పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన గండిక్షేత్రంలో రామబాణంతో వెలసిన శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో శుక్రవారం స్వామివారి హుండీల లెక్కింపు (పరకామణి) కార్యక్రమం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆలయంలో రోజులకు గాను స్వామి వారి హుండీలు లెక్కించగా లిరూ 9 లక్షల. 7 వేల. 5 వందన 54 రూపాయలు నగదు 5.గ్రాముల బంగారు, 3.20 గ్రాములు వెండి వస్తువులు, అన్నదానం హుండీ ద్వారా రూ14.407 రూ భక్తులు సమర్పించారని తెలిపారు. అధికారులు,దేవస్థానం ఉద్యోగులందరు రాష్ట్ర ఉన్నతాధికారుల సూచన మేరకు సాంప్రదాయ వస్త్రధారణతో పరకా మణి నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా దేవదాయశాఖ జూనియర్ అసిస్టెంట్ భారతి,ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి,ఉప ప్రధాన అర్చకులు రాజా స్వామి,ఆలయ పాలకమండలి ఛైర్మన్ కావలి కృష్ణతేజ,మాజీ ఛైర్మన్ కల్లూరు వెంకటస్వామి,చక్రాయపేట ఏపీజీ బ్యాంక్ మేనేజర్ భానుచంద్ర,ట్రిపుల్ ఐటీ విద్యార్థులు, సిబ్బంది, ఆర్కే వ్యాలీ పోలీస్ స్టేషన్ సిబ్బంది,మారేళ్లమడక వీఆర్వో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.




# పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా

పులివెందుల మేజర్ న్యూస్ పులివెందులలోని చెన్నారెడ్డి కాలనీ మసీద్ యందు నివాసం ఉంటున్న దాదాపు వంద పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ పండుగ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఉపాధ్యక్షుడు శశికాంత్ రెడ్డి రంజాన్ తోఫా పంపిణీ చేశారు, ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మునిసిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి, మాజీ చైర్మెన్ చిన్నప్ప, కోడి రమణ,నూరుల్లా గార్ల చేతుల మీదుగా పేదలకు తోఫా అందజేశారు, కార్యక్రమం లో ముస్లిం మతపెద్దలు, వైఎస్సార్సీపీ నాయకులు నిరంజన్ రెడ్డి ఖాదర్ , షఫీ తదితరులు పాల్గొని శశికాంత్ రెడ్డి సేవా భావాన్ని కొనియాడారు

# ప్లేస్ మెంట్ ఇంటర్వ్యూలలో 9 మంది విద్యార్థులు ఎంపిక




వేంపల్లె, మేజర్ న్యూస్: మండలంలోని ఆర్జీయూకేటీ పరిధిలోని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ క్యాంపస్ చదువుతున్న 9 మంది విద్యార్థులు ప్లేస్‌మెంట్ ఇంటర్వ్యూల్లో ఎంపికైనట్లు ఆర్కేవ్యాలీ డైరెక్టర్ కుమార స్వామి గుప్తా తెలిపారు. ప్లేస్ మెంట్ ఉద్యోగాలకు ఎంపిక్కెన విద్యార్థులను గురువారం డైరెక్టర్ కుమార స్వామి గుప్తా అభినందించారు. హైదరాబాద్ కు చెందిన పోసిడెక్స్ కంపెనీ ఆర్కేవ్యాలీ క్యాంపస్ లో ప్లేస్ మెంట్ ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు డైరెక్టర్ తెలిపారు. దీంతో సిఎస్ఈ ఇంజనీరింగ్ - 4 చదువుతున్న 9 మంది విద్యార్థులు ఎడాదికి 6 లక్షల ప్యాకేజీ కింద ఉద్యోగాలకు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను పరిపాలన అధికారి డాక్టర్ పెనుగొండ రవికుమార్, ప్లేస్‌మెంట్ కోఆర్డినేటర్ వినోద్, ప్లేస్ మెంట్ అధికారిసుందర్ కూడ అభినందించారు.

# వైయస్ సుశీలమ్మ నేత్రదానం-ఇద్దరు అంధులకు చూపు





పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల పట్టణం చవ్వా సుభాకర్ రెడ్డి కాలనీ లోని వైయస్ సుశీలమ్మ (84 సంవత్సరాలు) మరణించడం తో ఆమె భర్త వైయస్ ఆనంద్ రెడ్డి, కుమారుడు వైయస్ రాజేష్ రెడ్డి, కుమార్తె లు వైయస్ సునీత, సాధన లు నేత్ర దానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు కి సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతురాలి నివాసం నందు పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపడం జరిగింది. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని, కుటుంబంలోని వ్యక్తి లేదా సన్నిహితులు, బంధువులు మరణించిన సమయంలో దుఃఖంలో ఉన్నటువంటి కుటుంబ సభ్యులు సమయస్ఫూర్తి తో నేత్రదానానికి అంగీకరించి 9866727534 లేదా 7093204537 లకు సమాచారం ఇస్తే పార్థివ దేహం వద్దకే వచ్చి కార్నియా లను సేకరించడం జరుగుతుంది అన్నారు. ఈ సందర్భంగా నేత్రదానానికి అంగీకరించిన కుటుంబ సభ్యులకు బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

# షిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపంలో కొలువై ఉన్న మొట్టమొదటి శిరిడి సాయి బాబా ఆలయంలో గురువారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాల్లో భాగంగా ఉద యాస్తమాన స్వామివారికి ఆలయ అర్చకులు మురళి స్వామి పంచామృత అభిషేకం సహస్రనామార్చన ప్రత్యేక అలంకరణ మంగళ హారతులు తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనాన్ని కలిగించారు. అనంతరం ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ఎంతో పురాతనమైన ప్రసిద్ధిగాంచిన పులివెందులలో మొట్ట మొదట కొలువై ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు చేపట్ట డం జరుగుతుందని, స్వామివారిపై ఎంతో నమ్మకముతో ఆలయానికి వచ్చి భక్తులు తమ ముక్కులు చెల్లించుకుని పూజలు నిర్వహించడం జరుగుతోందని తెలియజేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సాయి సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

# ఉగాది, రంజాన్ పండుగల సందర్భంగా ప్రత్యేక ఆర్టీసీ బస్సులు


ప్రయాణీకులసౌకర్యార్థం బద్వేలు ఆర్టీసీ డిపో వారు మియాపూర్, హైదరాబాదు నుండి బద్వేలుకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు సర్వీసు ఏర్పాటు చేశామని ఆర్టీసీ, బద్వేలు డిపో డిఎం నిరంజన్ తెలిపారు. ఈ స్పెషల్ సర్వీసు బస్సులు 29.03.2025 వ తేది శనివారం రాత్రి మియాపూర్ (హైద్రాబాద్) నుండి రాత్రి 9 గంటల నుండి బయలుదేరుతుంది అన్నారు.(సర్వీస్ నెంబర్. 92518) రిజర్వేషన్ సౌకర్యం కల్పిం చారు. రెగ్యులర్ సర్వీసు18.15 మియాపూర్ టు హైదరాబాద్ నుండి బయలు దేరుతుంది. ఈ సర్వీసులకు రిజర్వేషన్ బద్వేల్ రిజర్వేషన్ కౌంటర్ నుండి రిజర్వేషన్ చేసుకొనే సౌకర్యం కల్పించ బడినది. కాబట్టి మియాపూర్ (హైద్రాబాద్) నుండి బద్వేలు కు రిజర్వేషన్ కావలసిన వారు పైన తెలుపబడిన సమయంలో బద్వేల్ రిజర్వేషన్ కౌంటర్‌లో రిజర్వేషన్ చేసుకో వచ్చు. త్వరపడండి. రిజర్వేషన్ కౌంటర్ నెంబర్ 8886090136 భాస్కర్ (ఫోన్ పే నెంబర్ కూడా ఇదే.) ఇంటి వద్ద నుండే ఫోన్ పే ద్వారా కూడా రిజర్వేషన్ చేసుకోండి. వాట్సప్ లో టికెట్ పంపుతారు. ఈ అవకాశాన్ని బద్వేల్, పరిసర ప్రాంత ప్రజలు, పోరుమామిల్ల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.






# ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక

సింహాద్రిపురం మేజర్ న్యూస్ ఉపాధిహామీ సామాజిక తనిఖీ ప్రజా వేదిక లో తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి మాజీ జడ్పీటీసీ సభ్యుడు పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం సింహాద్రిపురం మండల కేంద్రంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజా వేదికలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మారెడ్డి జోగిరెడ్డి గారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి 18వ సామాజిక తనిఖీ నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో మండల అధికారులు టీడీపి కూటమి నాయకులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.



# జెడ్.పి చైర్మన్ ని కలిసిన మాజీ ఏపీఐఐసీ డైరెక్టర్

ఖాజీపేట మేజర్ న్యూస్ బుధవారం నాడు జరిగిన జెడ్.పి చైర్మన్ ఎన్నికలో ముత్యాల రామగోవింద రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రామ గోవిందరెడ్డి నివాసంలో ఏపీఐఐసీ మాజీ డైరెక్టర్ దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డి తన అనుచరులతో కలిసి అభినందనలు తెలియచేసారు. జెడ్.పి చైర్మన్‌ని కలసిన వారిలో ఖాజీపేట సర్పంచుల సంఘం అధ్యక్షులు రావులపల్లి సర్పంచ్ పైడేల శివ రామిరెడ్డి, అంజ నేయకొట్టాలు సర్పంచ్ గోపిరెడ్డి పెద్దిరెడ్డి ఎంపీటీసీ జంగిటీ శివప్రసాద్, చంద్రశేఖర్ రెడ్డి వైకాపా నాయకులు కొత్తపేట గోపాల్ రెడ్డి, త్రిపురవరం సుబ్బారెడ్డి, అమరేశ్వర రెడ్డి, ముత్తులూరుపాడు బాబు, ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ శ్రీనాథరెడ్డి సుబ్బరెడ్డి ఉన్నారు.



## చిత్తా నుహాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

కలసపాడు మేజర్ న్యూస్ మండలంలోని స్థానిక సెయింట్ ఆంటోనీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చిత్త,నువాస్ రెడ్డి 17వ జన్మదిన వేడుకలను అబ్బా, జేజి, తల్లిదండ్రులు, బంధువులు, శ్రేయోభిలాషులు, ఆత్మీయులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలకు ముఖ్యఅతిథిగా కలసపాడు మండల వైసిపి నాయకులు, నారాయణ మాజీ జెడ్పిటిసి సుదర్శన్, పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు అల్పాహారాన్ని అందించారు. అనం తరం స్కూల్ వ్యాన్ డ్రైవర్లకు, ఆయమ్మలకు దుస్తులు పంపిణీ చేశారు.

## బద్దెన కళాపీఠం ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు

### గంగసాని సాంబశివారెడ్డి కళా పీఠం అధ్యక్షులు

బద్వేల్ టౌన్ మేజర్ న్యూస్ శ్రీ బద్దెన కళా పీఠం ఆధ్వర్యంలో విశ్వావసు నామ ఉగాది వేడుకలు స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు ఈనెల 30వ తేదీ ఆదివారం సాయంకాలం 5 గంటలకు నిర్వహించనున్నారు అని కలబిటం అధ్యక్షులు గంగసాయి సాంబశివారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయంకాలం 4 గంటల నుండి కమలకూరు సాలయ్య బృందం చే కర్ర సాము ప్రదర్శన, 5 గంటల నుండి బద్దెన విగ్రహానికి పూలమాల కార్యక్రమం, 6 గంటల నుండి పంచాంగ శ్రవణము, బ్రహ్మశ్రీ కనుమల్ల సత్యనారాయణ శర్మచే నిర్వహిస్తున్నారు. అనంతరము ఉగాది పురస్కారాలను సాహిత్యము శ్రీ తవ్వా ఓబుల రెడ్డికి మైదుకూరు, నృత్యం సి. బాబుకి బద్వేలు, సామాజిక సేవ బోగా చిన్నయ్య కడప, మూడు అంశాలకు ఇవ్వనున్నారు. ముఖ్య అతిథులుగా బద్వేలు డివిజన్ రెవిన్యూ అధికారి శ్రీ ఏ చంద్రమోహన్, మున్సిపల్ కమిషనర్ బద్వేల్ వివి నరసింహారెడ్డి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వి శేఖర్‌రావు బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాజులపల్లి వెంకట సుబ్బారెడ్డి, కళారత్న, లలిత కళాభిరామ పింఛము అధ్యక్షులు గొల్లపల్లి జయన్న, విశ్రాంత సీఈభూమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, పెసల నాగరాజ, బిజివేముల నాగేశ్వరరెడ్డి కార్యక్రమంలో అతిథులుగా హాజరు కానున్నారు. ప్రధాన కార్యదర్శి బలపనూరు శంభూప్రసాద్, కోశాధికారి మన్నేపల్లి రాజయ్య, ఉపాధ్యక్షు లు సివి నాగేశ్వరరావు, సాంస్కృతిక కార్యదర్శి చింతంరెడ్డి రామచంద్రారెడ్డి కోరినారు.

## రేపు గ్రామ పంచాయతీ రూములు వేలం పాట

చెన్నూరు మేజర్ న్యూస్: చెన్నూరు గ్రామ పంచాయతీకి సంబంధించి 2025-26 సంవత్సరానికి గాను పంచాయతీ సంబంధించిన బస్టాండ్,కూరగాయల మార్కెట్, జంతువదశాలకు సంబంధించిన రూములను గ్రామ అధికారుల ఆధ్వర్యంలో 29వ తేదీ శనివారం మధ్యాహ్నం 3 గంటలకు వేలం పాట నిర్వహిస్తున్నట్లు చెన్నూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి రామ సుబ్బారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వేలం పాటలో పాల్గొనదలచిన వారు గ్రామ పంచాయతీకి సంబంధించి ఇంటి పన్ను , కుళాయి పన్ను చెల్లించాలన్నారు.అలాగే వేలంకు సంబంధించి డిపాజిట్లు చెల్లించి వేలంపాటలో పాల్గొన్నాలన్నారు.





## వాసవి నగర్‌లో పేదలకు చీరలు పంపిణీ

వేంపల్లె, మేజర్ న్యూస్: స్థానిక వాసవి నగర్ లో పేదలకు చీరలు పంపిణీ చేశారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని గురువారం స్థానిక వాసవి నగర్ లో ఉన్న అబ్దుల్ రవూఫ్, ఆయేషాలు బిడ్డాల మిట్టలో ఉన్న పేదల మహిళాలకు చీరలు పంపిణీ చేశారు. రంజాన్ మాసం సందర్భంగా పేదలను ఆదుకొనేందుకు చీరలు పంపిణీ చేసినట్లు దాతలు చెప్పారు. జకాత్ పేరుతో ఆదాయంలో కొత్త డబ్బులను తీసి రంజాన్ మాసంలో పేదలను ఆదుకొనేందుకు నిత్యావసర సరుకులతో పాటు బట్టలు పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. అందులో భాగంగానే తాము సంపాదించిన ఆదాయంలో పేదలకు సరుకులు రూపంలో దానం చేసినట్లు దాత అబ్దుల్ రవూఫ్ చెప్పారు.

## బద్వేల్ మండలం అర్బన్ రైతు సేవా కేంద్రమును ఆకస్మికంగా తనిఖీ

### వ్యవసాయ శాఖ ఏడి నాగరాజు




బద్వేల్ మేజర్ న్యూస్ బద్వేల్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని బద్వేల్ మండలం అర్బన్ రైతు సేవా కేంద్రమును గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసిన వ్యవసాయ సహాయక సంచాలకులు నాగరాజు. సేవ కేంద్రం నందు రైతు విశిష్ట సంఖ్య గుర్తింపు నమోదు ప్రక్రియను పర్యవేక్షించడం జరిగింది. ఇందులో భాగంగా రైతు ఆధార్ కార్డు, పట్టాదారు పాసుబుక్కు,మొబైల్ నెంబరు తీసుకొచ్చిన ప్రతి రైతుకి సొంత భూమి కలిగిన రైతుకి ఈ విశిష్ట గుర్తింపు సంఖ్య జారీ చేయడం జరుగుతుంది.ఇది చాలా ఆవశ్యం. ప్రభుత్వ ప్రయోజనాలు పొందాలంటే ఫార్మర్ ఐడి ఏపిఎఫ్ ఆర్ రిజిస్ట్రేషన్ అనేది ముఖ్యం అన్నారు అన్నారు..పీఎం కిసాన్ యాంత్రికరణ, అన్నదాత సుఖీభవ, ఇతరత్రా ప్రభుత్వ ప్రయోజనాలు పొందాలంటే ఈ విశిష్ట గుర్తింపు సంఖ్య చాలా అవసరం బద్వేల్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని బద్వేలు గోపవరం అట్లూరు సిద్దవటం మండలాల్లో ఈ ప్రక్రియ కొనసాగుతోంది .రైతుల నుంచి మంచి స్పందన గమనించడం జరిగింది. కాబట్టి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వము సంయుక్తంగా నిర్వహించేటటువంటి ఈ గుర్తింపు సంఖ్య జారీ ప్రక్రియలో రైతులు భాగస్వాములై తక్షణం రైతు సేవా కేంద్రంలో సంప్రదించి రేపు,ఎల్లుండి అనగా శుక్ర, శని వారము రోజులలో రైతు సేవా కేంద్రంలో సంప్రదించవలసినదిగా మనవి. వ్యవసాయ శాఖ 50 శాతం సబ్సిడీపై యాంత్రికరణ పథకం కింద పంపిణీ చేస్తున్నటువంటి వ్యవసాయ పనిముట్లు సస్యరక్షణ పరికరాలు ట్రాక్టర్ ఆధారిత పనిముట్లు రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులందరూ తక్షణము రైతు చెల్లించాల్సిన మొత్తాలను కూడా ఆన్లైన్ పేమెంట్ ద్వారా చెల్లించాలి. దాదాపు 78 మంది ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకుంటే ఇప్పటివరకు కేవలం 22 మంది మాత్రమే కట్టాల్సిన మొత్తాన్ని సబ్సిడీ పోను నికరంగా రైతు చెల్లించాల్సిన మొత్తాలను సదరు కంపెనీలకు అగ్రోస్ ద్వారా పంపిణీ కొరకు ఆన్లైన్ పేమెంట్ చేయాలి .ఆన్లైన్ పేమెంట్స్ అది కూడా రైతు సేవా కేంద్రం సహాయ వ్యవసాయలు దగ్గర మాత్రమే చెల్లించాలి ఇది చాలా ఆలస్యం అవుతోంది. రిజిస్ట్రేషన్ ఏమో దాదాపు 78 మందికి అయితే పేమెంట్ కేవలం 22 మంది రైతులు మాత్రమే చేశారు. గోపవరం అట్లూరు మండలాల్లో దారుణంగా పరిస్థితి ఉంది. రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులు రేపు(28.3.25) సాయంత్రం లోపల అంటే శుక్రవారం సాయంత్రం 5 గంటల లోపల చెల్లించకపోతే వారి స్థానం లో ఇతర రైతులను ఎంపిక చేసి ఈ వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేయడం జరుగుతుంది. ఇప్పటికే వారం రోజులుగా బద్వేల్ డివిజన్ పరిధిలోని వారికి ఫోన్లు చేస్తున్నప్పటికీ స్పందించడం లేదన్నారు.కొత్తగా అవసరమైన రైతులు కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు కానీ డబ్బులతో సహా వెళ్లి అక్కడ పేమెంట్ చేసి రిజిస్ట్రేషన్ మరియు పేమెంటు ఏక కాలంలో ఐదు నుండి పది నిమిషాల వ్యవధిలోనే పూర్తి చేయడం జరుగుతుంది.

## ప్రతి ఒక్కరు హెల్మెట్ కచ్చితంగా ధరించాలి

### మాజీ ప్రభుత్వ సలహాదారులు నాగర్జున రెడ్డి



పోరుమామిళ్ల పట్టణంలోని శ్రీకృష్ణ శారద డిగ్రీ కళాశాల లో గురువారం విద్యార్థులను ఉద్దేశించి కళాశాల కరస్పాండెంట్ మరియు మాజీ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో ప్రస్తుతం ద్విచక్ర వాహనాల ప్రమాదాలు ఎక్కువ య్యాయని ఆయన పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడప డం. మైనర్లు అధిక వేగంతో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ద్విచక్రవాహనాల్లో ముగ్గురు లేదా నలుగురు హెల్మెట్ లేకుండా అతివేగంగా నడపడం వలన ప్రమాదం జరిగి క్షణా ల్లో ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబాలు అనాధలు అవుతున్నాయని, తల్లిదండ్రుల బాధ వర్ణనాతీతమన్నారు. రెండు రోజుల క్రితం కలసపాడు మండలంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని లింగారెడ్డి పల్లెకు చెందిన భార్యభర్తలు మరణించడం, రాజంపేట దగ్గర రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరు మరణించడం ఇలాంటి ప్రమాదాలు ప్రతిరోజు హెల్మెట్ ధరించక ఎన్నో ప్రాణాలు గాల్లో కలిసిపోవడం బాధాకరమన్నారు. మద్యం సేవించి లారీలు, టిప్పర్లు, బస్సులు నడిపే వారిపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తే ప్రమాదాలు జరిగే అవకాశాలు తక్కువగా ఉంటాయన్నారు. హెల్మెట్ ధరించకుండా, మద్యం సేవించి వానలు నడపడం, లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపే వారిపై సంబంధిత శాఖవారు పోలీసు అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని నాగార్జున రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో హెల్మెట్ కచ్చితంగా ధరించాలని అక్కడి పోలీసులు కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని, కర్ణాటక రాష్ట్రంలో ద్విచక్ర వాహనం నడిపే వారికి వెనకాల కూర్చున్న వారికి కచ్చితంగా హెల్మెట్ ధరించే విధంగా పోలీస్ శాఖ కఠినంగా అమలు చేస్తుందన్నారు. ఇప్పటికైనా స్పందించి పోలీస్ శాఖ వారు కఠిన నిర్ణయాలు తీసుకోవాలని ఆయన కోరారు.



## జడ్పీ చైర్మన్ రామ గోవిందరెడ్డికి శుభాకాంక్షలు

ముద్దనూరు మేజర్ న్యూస్: కడప జిల్లా జడ్పీ చైర్మన్ గా ముత్యాల రామ గోవింద రెడ్డి ఎన్నిక కావడంపై వైఎస్ఆర్సిపి ముద్దనూరు మండల అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన ఎన్నికల్లో జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ గా ముత్యాల రామ గోవిందరెడ్డి ఎంపిక కావడం జరిగిందని హర్షం వ్యక్తం చేశారు.

## పోషకాహారం కలిగిన ఆహారాన్ని తీసుకోవాలి

### మహిళా సంరక్షణ కార్యదర్శి సునంద



చెన్నూరు మేజర్ న్యూస్: బాలికలలో ఉన్న పోషకాహార లోపాలను గుర్తించి సరైన పోషకాహారాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శి సునంద అన్నారు.గురువారం చెన్నూరు సరస్వతినగర్‌లోని అంగన్వాడీ కేంద్రంలో కిషోర బాలిక వికాసం పైన అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కిషోర బాలికలకు బాల్య వివాహాలు,లైంగిక వేధింపులు, ఇతర నేరాల గురించి అవగాహన కల్పించారు. అనంతరం శక్తి యాప్ ను ప్రతి ఒక మహిళ తన మొబైల్లో డౌన్లోడ్ చేసుకొని ఆపదసమయంలో సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త లక్ష్మీదేవి,కిశోర బాలికలు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ టెస్ట్ డోస్ పరీక్షలు



పెండ్లిమర్రి మేజర్ న్యూస్ నంది మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని టీబీ పేషెంట్ కు సంబంధించిన వారి కుటుంబ సభ్యులకు డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో టెస్ట్ డోస్ పరీక్షలు నిర్వహించారు 42 గంటల తరువాత పాజిటివ్ వస్తే టీబీ చికిత్స ప్రారం భిస్తారు.... నెగటివ్ వచ్చిన వారికి 3 3నెలలు చికిత్స అందిస్తారు టెస్ట్ డోస్ చేయడము వలన టీబీ వీలైనంత త్వరలో టీబీని నిర్ధారణ చేసి టీబీ ని ఎలిమినేట్ చేయవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఎంపి హచ్ డబ్ల్యూ రవీంద్రనాథ్, సిహెచ్ఓ ఎస్.. తౌఫిక్ అలీ, ఫరూక్, ఉదయ శ్రీ, ఏఎన్ఎం స్వరూప, ఆశా వర్కర్ శ్రీదేవి పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో



కలసపాడు:మేజర్ న్యూస్: మండలంలో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను గురువారం ఉదయం కలసపాడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహబూబ్ బీ కలసపాడు మండలం లోని పెండ్లిమర్రి, చెన్నారెడ్డీపల్లె,, గ్రామాల్లో ఉపాధి హామీ పథకం పని చేస్తున్న కూలీల స్థితి గతుల పై ఆరాతీశారు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు చేయడం లో ప్రభుత్వ నిబంధన ప్రకారం అమలు జరుగుతున్న విధానం పై అవగాహన కలిగి ఉండాలని,ఎండ వేడిమి నుండి తప్పించుకుని ఉపాధి కూలీలు చేస్తున్న పని గమనిస్తూ వారి సమస్యలను శ్రద్ధగా విని వారికి ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఉదయం పనికి వెళ్లి తిరిగీ ఎండ వేడిమి నుండి తప్పించుకుని ఉపాధి హామీ పథకం క్రింద ఇవ్వబడిన పనులు చేస్తూ ఎలాంటి ఇబ్బందులూ లేకుండా కూలీలు పట్ల జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె టఏకు ఏపీఓకు తెలిపారు.చేస్తున్నపనికి తగిన కూలి డబ్బు లు వస్తున్నాయా?అని కూలిలను అడిగితెలుసుకున్నారు. కూలీల సమస్యల పై అవగాహన కల్పించి ఉపాధి సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు.అనంతరం మస్టర్లు వెరిఫికేషన్ చేశారు. త్రాగు నీరు, నీడ కూలీలకు రావణా తదితర విషయాలపై దృష్టి ఫీల్డ్ అసిస్టెంట్ లు, టెక్నికల్ అసిస్టెంట్ ఏ పీ ఓ లు కూలీల పట్ల శ్రద్ధ చూపడం లో నిర్లక్ష్యంగా వ్యవహరించి నట్లైతే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంటు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## లోక్ సభలో రాహుల్ గాంధీకి మాట్లాడే అవకాశం ఇవ్వాలి



పులివెందుల మేజర్ న్యూస్ లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి మాట్లాడే అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వేలూరు శ్రీనివాసులు రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పార్లమెంట్‌లో రాహుల్ గాంధీ ప్రయత్నిస్తుండగా స్పీకర్ అడ్డుకొని మాట్లాడే అవకాశం ఇవ్వకపోవడం దారుణమన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రతిపక్ష నేతకు ప్రశ్నించే అవకాశం ఇవ్వకపోవడం అప్రజాస్వామికమన్నారు. వారం రోజులుగా రాహుల్ గాంధీ ప్రసంగాన్ని కట్టడి చేయడం సబబు కాదన్నారు. దేశ చరిత్రలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ రాలేదని శ్రీనివాసులు రెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ప్రస్తావించేందుకు ఆకాశం ఇవ్వాలని కోరారు.

# జమ్మలమడుగును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతాం

### -సీఎస్ఐ రాయలసీమ డయాసిస్ దుకాణాలు ప్రారంభించిన ఎమ్మెల్యే ఆది, భూపేష్ రెడ్డి


జమ్మలమడుగు : జమ్మలమడుగు మున్సిపాలిటీ సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దడమే తమ లక్ష్యం అని, ఈ మేరకు పట్టణంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, నూతన నిర్మాణాలు చేపట్టి పట్టణం అభివృద్ధి చేస్తామని రాష్ట్ర విప్, శాసనసభ్యులు చదిపిరాళ్ళ ఆదినారా యణ రెడ్డి పేర్కొన్నారు. ఈరోజు జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారా యణ రెడ్డి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి ల సహకారంతో దాదాపు రూ.18 లక్షల వ్యయం వెచ్చించి పాత బస్టాండ్ కూడలిలో నూతనంగా నిర్మించిన సీఎస్ఐ రాయలసీమ డయాసిస్ దుకాణాల సముదాయాన్ని ఎమ్మెల్యే ఆదినారా యణ రెడ్డి, టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి, సిఎస్ఐ టౌన్ చర్చ్ ఫాదర్ రెవరెండ్ థామస్ ప్రసాద్ రావు,ఎన్డీఏ కూటమి నాయకులు గోనా పురుషోత్తం రెడ్డి, జామియా మసీదు పీఠాధిపతి సయ్యద్ షా సాదిక్ పాషా ఖాద్రీ లతో కలిసి రిబ్బన్‌కట్ చేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి దుకాణాలను ప్రారంభించారు. అంతకు ముందు ఎమ్మెల్యే ఆది నారాయణ రెడ్డి మరియు టిడిపి ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి, నాయకులను నూతన దుకాణాల యజ



మానులు కాశ్మీర్ శాలువాలు పూలదండ లతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే ఆది మాట్లాడుతూ జమ్మల మడుగు పట్టణంలో వందల సంవత్సరాల నుంచి దుకాణాలు ఉన్నాయని, వాటి స్థానంలో కొత్తగా నిర్మాణాలు చేపట్టి జమ్మలమడుగు మున్సిపాలిటీని అందంగా తీర్చిదిద్దుతామని అలాగే ప్రజలకు ట్రాఫిక్ సమస్య లేకుండా రోడ్లు కూడా విస్తరించి నాలుగు రోడ్ల రహదారి ఏర్పాటు చేస్తామని దీని వల్ల ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ సమస్య లేకుం డా ఉంటుందని తెలిపారు. దుకాణదారులు కూడా నూతన దుకాణాలతో వాహన దారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఒకే విధంగా తమ వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు. టిడిపి ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు కేంద్ర, రాష్ట్ర సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని, ప్రజలకు, చిరు వ్యాపారులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రుణాలు మం జూరు చేసి వ్యాపారాలు చేసుకుని అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తా మని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట రామిరెడ్డి, అర్బన్ సీఐ లింగప్ప, సిఎస్ఐ రాయలసీమ డయాసిస్ దుకా ణ సముదాయాల ఇన్చార్జ్ వైకే కిరణ్, ఎన్డీఏ కూటమి నాయ కులు, టిడిపి, బిజెపి నాయకులు, ముస్లిం మైనార్టీ నాయకులు, పూల దుకా ణాల యజమానులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఉప సర్పంచ్ ఎన్నికలు





యర్రగుంట్ల మేజర్ న్యూస్ మండల పరిధిలోని తుమ్మలపల్లె, సిర్రాజు పల్లె గ్రామాలలో ఉపసర్పంచ్ ఎన్నికలు నిర్వహించారు.గురువారం తుమ్మల పల్లె గ్రామ సచివాలయంలో ఉప సర్పంచ్ ఎన్నికలను ఎంపీడీవో వెంకటరమణయ్య సమక్షంలో నిర్వహించారు. 10 మంది వార్డు మెంబర్లు ఉండగా ఏడు మంది వార్డు మెంబర్లు హాజరయ్యారు. వీరిలో 7 మంది వార్డు మెంబర్లు 7 వార్డుకు చెందిన గొర్ల తులసమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎంపీడీవో వెంకటరమణయ్య నియామక పత్రాన్ని అందజేశారు. సిర్రాజు పల్లె గ్రామంలో ఉప సర్పంచ్‌గా ఎదురులపల్లి సుబ్బమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈవోపీఆర్డి రహంతులయ్య సమక్షంలో సమక్షంలో ఉపసర్పంచ్ ఎన్నికలు నిర్వహించారు. గ్రామంలోని వార్డు సభ్యులందరూ కలిసి సుబ్బమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఈవోపీఆర్డి రహంతులయ్య తెలియజేశారు. ఈ మేరకు నియామక పత్రాన్ని సుబ్బమ్మకు అందజేశారు. ఈ రెండు గ్రామాల ప్రజలు వార్డు సభ్యులు ఉప సర్పంచ్ ఎన్నికలపై హర్షం వ్యక్తం చేశారు. రెండు గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ నరేష్ బాబు ఆధ్వర్యంలో ముద్దనూరు ఎస్సై మైనూద్దీన్ పోలీసుల బందోబస్తు నడుమ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి.

# బోగాధమ్మాకు సాయినాథ్ శర్మ పూజలు

### ఆలయ మండల పూజా సేవలోపాల్గొన్న కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ

కమలాపురం మేజర్ న్యూస్ కమలాపురం మండలం పరిధిలోని పందిళ్ళ పల్లె గ్రామంలో నూతనంగా ప్రతిష్ట గావింపబడిన భోగాధమ్మ ఆలయంలో, ప్రతిష్ట మండల పూజా సేవలో తెలుగునాడు ప్రజాసేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు వైయస్సార్సీపి రాష్ట్ర నాయకుడు కాశీ భట్ల సత్య సాయినాథ్ శర్మ పాల్గొని పూజ చేశారు. గ్రామస్తులు ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు గురువారం ఆయన ఆలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి పోతురాజు స్వామికి పూజలు నిర్వహించి ప్రతిష్ట మండల పూజ హెూమం పూర్ణాహుతి కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఆలయానికి విచ్చేసిన సాయినాథ్ శర్మ కి ప్రతిష్ట ఆచార్యులు, రామనపల్లె వెంకటేశ్వర శర్మ వేదమంత్ర ఆశీర్వచనం చేసారు. ఆలయ కమిటీ సభ్యులు సాయినాథ్ శర్మ కు పూలమాలలు వేసి శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా సాయినాథ్ శర్మ మాట్లాడుతూ గ్రామంలో కలిసికట్టుగా గ్రామ దేవత అయిన భోగాదమ్మ ఆలయాన్ని భక్తిశ్రద్ధలతో పునర్నిర్మాణం చేయడం గ్రామానికి శుభ పరిణామమన్నారు. భోగాధమ్మ అమ్మవారు అనుగ్రహంతో పందేళ్లపల్లె గ్రామం పాడిపంటలతో కళకళలాడుతూ దినదినాభివృద్ధి చెందాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో అలయ



కమిటీ సభ్యులువెన్నపూస సాయినాథ్ రెడ్డి, కంచంరెడ్డి లక్ష్మి కళ్యాణ్ కుమార్ రెడ్డి, బొర్రా నాగేశ్వర రెడ్డి, అట్లా బాబుల్ రెడ్డి,పెర్ల గోవర్ధన్ రెడ్డి, కొంగాని శ్రీనివాసులు,కళాశాల చెంద్రాయుడు పాల్గొన్నారు



## వెంకటేశ్వర టౌన్షిప్ సమస్యలు పరిష్కరిస్తాం

కడప సిటీ మేజర్ న్యూస్ పాత కడపలోని వెంకటేశ్వర టౌన్షిప్ నివాసులు రోడ్డు డ్రైనేజీ లేదని తెలియజేయడం జరిగింది, నేడురాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి పోలీట్ బ్యూరో సభ్యులు కడప పార్లమెంట్ అధ్యక్షులు ఆర్ శ్రీనివాస రెడ్డి అధికారులతో కలిసి అక్కడికి వెళ్లి స్థలాన్ని పరిశీలించి, పద్ధతి ద్వారా అక్కడ డెవలప్మెంట్ చేస్తామని ప్రజలకు మాట ఇవ్వడం జరిగింది, మా వంతు సాయంగా ఒక లక్ష రూపాయలు సహాయాన్ని అందిస్తామని తెలియచేయటం జరిగింది.

## ఇఫ్తార్ పుణ్యకార్యం

### ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్యరెడ్డి



కమలాపురం మేజర్ న్యూస్ రంజాన్ మాసంలో ఏర్పాటు చేసే ఇఫ్తార్ పుణ్య కార్యక్రమము అని ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి తెలిపారు గురువారం కె.అప్పయ్య పల్లె గ్రామ సమీపంలోని మసీద్ ఏ మహమ్మదీయ మసీదులో మాజీ ఎంపీటీసీ టిడిపి నాయకురాలు మోదిన్ బి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్త నరసింహారెడ్డి తో కలిసి ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లింలు పవిత్రంగా భావించే రంజాన్ మాసంలో ఎంతో నిష్టతో 41 రోజులు ఉపవాసాలు ఉంటారని తెలిపారు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎలాంటి ఆహార పదార్థాలు తీసుకోకుండా నిష్ఠతో ఉపవాస దీక్ష చేపడతారని అలాంటివారు దీక్ష విరమించే సమయంలో ఇలాంటి ఇఫ్తార్ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు ఇందులో ప్రతి ముస్లిం తనకు ఉన్నదాంట్లో ఇతరులకు దానం చేసే గుణం కలిగి ఉంటారని ఇతరులకు సహాయం చేయడం అనేది గొప్ప గుణమని వారు తెలిపారు ఇలాంటి కార్యక్రమాలు ఇంకా చాలా మంది చేపట్టాలని లేని వారికి ఉన్నవారు దానం చేయాలనే ఆచారాన్ని పాటించడం గొప్ప విషయం అన్నారు రానున్న రంజాన్ పండుగను ప్రతి ముస్లిం సోదరులు సంతోషంగా జరుపుకోవాలని వారు తెలిపారు మీకు తోచిన కాడికి ఇతరులకు సహాయం చేస్తే అది అల్లాకు సహాయం చేసినట్లే భావిస్తారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వాసుదేవ రెడ్డి, ఖాదర్ బాషా, దివాకర్ రెడ్డి,కంకర సుబ్బారెడ్డి, రాఘవరెడ్డి జంపాల నరసింహారెడ్డి బొయిల శంకర్ రెడ్డి ధర్మారెడ్డి రహీం బాబుల్ చిన్న సుబ్బారెడ్డి పల్లె రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## లారీ బోల్తా ... ఒకరి మృతి



ఖాజీపేట మేజర్ న్యూస్ ఖాజీపేటలో లారీ బోల్తాపడి ఒకరు మృతి చెందిన సంఘటన బుధవారం తెల్లవారు జామున జరిగింది. వివరాల్లోకి వెళితే నరస రావుపేట నుండి మదనపల్లెకు పశువుల దానాతో వెళుతున్న ఏపీ 04ఎపి 0385 నెంబర్ గల లారీ కాజీపేట సమీ పంలోని కడప కర్నూలు నేషనల్ హైవే మీద యశ్వంత్ బ్రిడ్జి సమీపంలో రోడ్డు మధ్యలో గల డివైడర్ను ఎక్కించి బోల్తా పడింది దీంతో ప్రొద్దుటూరుకి చెందిన డ్రైవర్ దూదేకుల మాబు సాహెబ్ (47) బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే మృతి చెందారు. ఈయనకు భార్య ఒక కొడుకు ఉన్నారు. రంజాన్ సమీపిస్తున్న రోజుల్లో తన భర్త మృతి చెందడంతో ఆమె కన్నీరు మున్నీరుగా విలపించటం అందరినీ కలిసి వేసింది. మృతువి భార్య ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ మోహన్ తెలిపారు.

# పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ సదస్సు

దాల్మియా సిమెంట్ (భారత్) లిమిటెడ్ వారు ప్రస్తుత ఇంటిగ్రేటెడ్ సిమెంట్ ప్లాంట్ లైమ్ స్టోన్ మైన్ సామర్థ్యాన్ని విస్తరించాలని ప్రతిపాదించిన ప్రాజెక్టులకు సంబంధించి ఈరోజు పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ సదస్సులు నిర్వహించడం జరిగింది. మెస్సేర్స్. దాల్మియా సిమెంట్ (భారత్) లిమిటెడ్ వారు సిమెంట్ ఉత్పత్తి సామర్థ్యాన్ని 4.6 MTPA నుంచి 12.6MTPA పెంచుకొనడానికి క్లింకర్ ఉత్పత్తి సామర్థ్యాన్ని 2.6 MTPA నుంచి 7.6 MTPA, వేస్ట్ హీట్ రికవరీ సిస్టం ఉత్పత్తి సామర్థ్యాన్ని 12 MW TO 28 MW పెంచుకొనడానికి, లైమ్ స్టోన్ ఉత్పత్తి సామర్థ్యాన్ని 3.819 MTPA నుంచి 11.32 MTPA పెంచుకొనడానికి ప్రతిపాదించడం జరిగింది. ఈ సదస్సుల కలెక్టర్ సమక్షంలో దుగ్గనపల్లి, నవాబుపేట, చిన్నకొమ్మెర్ల గ్రామస్తులు పాల్గొని ప్రతిపాదిత ప్రాజెక్ట్ల గురించి తమ అభిప్రాయాలు, సూచనలు అభ్యంతరాలను తెలియజేయడం జరిగింది. ఈ




సదస్సులో శాసనసభ సభ్యులు ఆది నారాయణ రెడ్డి, శాసన మండలి సభ్యులు పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ

### రికార్డుల పరిశీలన.. పెండింగ్ కేసులపై ఆరా



కడప క్రైమ్ – మేజర్ న్యూస్ జమ్మలమడుగు రూరల్ పరిధిలోని తలమంచి పట్నం పోలీస్ స్టేషన్ను ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఉమెన్ హెల్ప్డెస్క్ను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్టేషన్ పరిసరాలు పరిశీలించారు. స్టేషన్ ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పెండింగ్ కేసులు త్వరగా విచారించి పరిష్కరించాలన్నారు. రికార్డులు అప్ డేట్ చేసుకోవాలని ఆదేశించారు. సిబ్బందితో మాట్లాడి వారికి కేటాయించిన విధుల గురించి తెలుసుకున్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సబ్ డివిజన్ పరిధిలో దొంగతనాలు, ఇతర నేరాలు జరగకుండా పగలు, రాత్రి ముమ్మరంగా గస్తీ నిర్వహించాలని ఆదేశించారు. స్టేషన్లో సిసిటిఎన్ఎస్ పనితీరును పరిశీలించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చే ఫిర్యాదులపై సత్వరం స్పందించి క్షుణ్ణంగా విచారణ జరిపి నిర్దిష్ట సమయంలో పరిష్కరించాలని ఆదేశించారు. ఫిర్యాదు దారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. స్టేషన్ లో సిబ్బంది విధులను గురించి జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. వృత్తి పరమైన సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, పరిశీలించి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను(బ్లాక్ స్పాట్స్) గుర్తించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పాతనేరస్థులు, సస్పెక్ట్ల కార్యకలాపాలపై నిఘా ఉంచాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా గ్రామాలకు వెళ్లి ప్రజలతో ముఖా ముఖి మాట్లాడి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేసి ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని ఆదేశించారు. గ్రామాల్లో నైట్ హాల్ట్ చేయాలని ఆదేశించారు. అసాంఘిక కార్యకలాపాలైన మట్కా, క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ వెంట జమ్మలమడుగు డిఎస్పీ వెంకటేశ్వర రావు, జమ్మలమడుగు రూరల్ సిఐ గోపాల్రెడ్డి, అర్బన్ సిఐ ఎస్.లింగప్ప, సబ్ డివిజన్లోని ఎస్ఐలు, స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# ఇంటర్లో తెలుగుభాషను ఐచ్ఛికం చేయడం అనుచితం

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: ఇంటర్మీడియట్లో తెలుగు సబ్జెక్టును ఐచ్ఛికం చేస్తూ ఆదేశాలు జారీ చేయడం ప్రభుత్వ అనుచిత చర్య అని కడప జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి,తెలుగు రక్షణ వేదిక అధ్యక్షుడు జింకా సుబ్రహ్మణ్యం అన్నారు. గతంలో ద్వితీయ భాషగా చదువుకున్న విద్యార్థులు ఈ ఏడాదినుండి తెలుగుకు దూరం కావటమేనని అన్నారు. సాహిత్యం చదవడం వల్ల విద్యార్థులకు సంస్కారం అలవాడటంతో పాటు చక్కని విచక్షణ, సమస్యలను ఎదుర్కొనే ధైర్యం అలవాడతాయని అన్నారు. తెలుగు భాష చదవటం



వల్ల మనభాష గొప్పతనాన్ని తీయదనాన్ని తెలుసుకుంటారని తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే ఇలాంటి నిర్ణయం తీసుకోవడం దురదృష్టకరమని అన్నారు. ఇతర రాష్ట్రాలైన తమిళ నాడు కర్ణాటక కేరళ ప్రభుత్వాలు వారి భాషలో చదివిన వారికి ఉద్యోగాల్లో ప్రోత్సా హాలు ఇస్తుంటే మనం విద్యార్థులకు తెలుగుకు దూరం చేయటం సరి కాదని వారు భవిష్యత్తులో జయంతులు వర్ధంతిలకు తేడా తెలియ కుండా తయారవుతారని ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి ఆయన విజ్ఞప్తి చేశారు.

# గండి క్షేత్రంలో అంజన్న హుండీ లెక్కింపు


చక్రాయపేట మేజర్ న్యూస్ :రాయలసీమ జిల్లాల్లో పవిత్ర పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన గండిక్షేత్రంలో రామబాణంతో వెలసిన శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో గురువారం స్వామివారి హుండీల లెక్కింపు కార్యక్రమం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆలయంలో స్వామి వారి హుండీలు లెక్కించగా రూ,9,07,554/- నగదు 5.గ్రాముల బంగారు,3.20 గ్రాములు వెండి వస్తువులు, అన్నదానం హుండీ ద్వారా రూ.14,407/- భక్తులు సమర్పించారని తెలిపారు. అధికారులు,దేవస్థానం ఉద్యోగులందరు రాష్ట్ర ఉన్నతాధికారుల సూచన మేరకు సాంప్రదాయ వస్త్రధారణతో పరకామణి నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా దేవదాయశాఖ జూనియర్ అసిస్టెంట్ భారతి,ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి,ఉప ప్రధాన అర్చకులు రాజా స్వామి,ఆలయ పాలకమండలి ఛైర్మన్ కావలి కృష్ణతేజ,మాజీ ఛైర్మన్ కల్లూరు వెంకటస్వామి, చక్రాయపేట ఏపీజీ బ్యాంక్ మేనేజర్ భానుచంద్ర, ట్రిపుల్ఐటీ విద్యార్థులు,



సిబ్బంది, ఆర్కేవ్యాలీ పోలీస్ స్టేషన్సిబ్బంది, మారేళ్ల మడక వీఆర్వో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీకి మాట్లాడే అవకాశం ఇవ్వకపోవడం అన్యాయం, అప్రజాస్వామికం : డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

**వేంపల్లె, మేజర్‌న్యూస్:** లోక్ సభలో ప్రతిపక్ష నేత,కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ కి స్పీకర్ మాట్లాడే అవకాశం ఇవ్వకపోవడం అన్యాయం, అప్రజాస్వామికం అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి ఆవేదన వెలిబుచ్చారు. గత వారం రోజులుగా లోక్ సభలో రాహుల్ గాంధీ మాట్లాడేందుకు స్పీకర్ అవకాశం ఇవ్వకపోవడం, బుధవారం రాహుల్ గాంధీ మాట్లాడుతుండగా స్పీకర్ సభను వాయిదా వేసి వెళ్ళిపోయినందుకు గాను గురువారం వేంపల్లి లో కాంగ్రెస్ నాయకులు నల్ల జెండాలతో, నల్ల రిబ్బన్లతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 140 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర గల పార్టీ అన్నారు.రవి అస్తమించని బ్రిటీష్ పాలకులను తరిమికొట్టి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ.నవ భారత నిర్మాణంలో ప్రముఖ పాత్ర వహించిన పార్టీ. స్వాతంత్ర్య అనంతరం 78 సంవత్సరాలలో 55 సంవత్సరాలు దేశాన్ని పరిపాలించిన పార్టీ. గాంధీ, నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, పటేల్, సంజీవ రెడ్డి, ఇందిరమ్మ, సోనియమ్మ లాంటి గొప్ప నాయకులు నాయకత్వం వహించిన పార్టీ.దేశ సమగ్రత కోసం మహాత్మా గాంధి,ఇందిరా గాంధీ,రాజీవ్ గాంధీ లాంటి కాంగ్రెస్ అగ్ర నాయకులు ఆత్మ బలిదానం చేశారు.దేశ భక్తుల ,త్యాగధనుల పార్టీ.దేశం లో ప్రజాస్వామ్యాన్ని, లౌకిక వాదాన్ని పరిరక్షించిన పార్టీ. ప్రస్తుతం లోక్ సభలో ప్రధాన ప్రతిపక్ష హోదా కలిగిన పార్టీ.99 మంది లోక్ సభ సభ్యులు వున్న పార్టీ. అటువంటి ప్రధాన ప్రతిపక్ష హోదా కలిగిన కాంగ్రెస్ పార్టీ కి లోక్ సభలో నాయకుడు రాహుల్ గాంధీ.6 సార్లు ఎంపీ అయ్యారు.లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు. ఒక్క మాటలో చెప్పాలంటే పార్లమెంటరీ ప్రజా స్వామ్యంలో షాడో ప్రధాన మంత్రి,అటువంటి నాయకుడు రాహు ల్ గాంధీకి స్పీకర్ మాట్లాడే అవకాశం ఇవ్వకపోవడం దురదృష్టకరం. బుధవారం రాహుల్ మాట్లాడుతుండగా స్పీకరు సభను వాయిదా వేసి



వెళ్ళిపోవడం అవమానకరమని తులసి రెడ్డి అన్నారు. ప్రతిపక్ష నాయకుడుగా నిరుద్యోగం, అధిక ధరలు, అప్పులు, రైతాంగ సమస్యలు, కుంభ మేలా మృతులు , భారతీయులకు అమెరికా అధికారులు బేడీలు వేయడం తదితర అంశాలపై మాట్లాడవలసిన అవసరముంది. అందుకు అవకాశం ఇవ్వకపోవడం అప్రజాస్వామికం.ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం అని చెప్పుకునే మన దేశానికి ఇది మంచిది కాదు.ప్రతిపక్ష నాయకుడు గా రాహుల్ గాంధీ కి మాట్లాడే అవకాశం స్పీకర్ ఇవ్వాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు.నిరసన కార్యక్రమం లో పులివెందుల నియోజకవర్గం కాంగ్రెస్ సమన్వయ కర్త ధ్రువ కుమార్ రెడ్డి,జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు సుబ్రమణ్యం,వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు బీగాల రామ కృష్ణ,పులివెందుల మండల శాఖ అధ్యక్షుడు అనిల్ కుమార్ రెడ్డి,వేముల మండల శాఖ అధ్యక్షుడు వెంకటేష్, చక్రాయ పేట మండల శాఖ అధ్యక్షుడు రామాంజనేయ రెడ్డి, పెండ్లి మర్రి మండల శాఖ అధ్యక్షుడు మహబూబ్ బాషా మాష్, ఉత్తన్న, బద్రి, సాయి, రవి, నాగరాజు, చందు, అనిల్ రమణ, వినయ్,వేమా రాజా, వేమయ్య మదార్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో ఎ.ఐ.సి.సి.ప్రధాన కార్యాలయంలో జిల్లా, నగర అధ్యక్షుల సమావేశం



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** న్యూ ఢిల్లీ, 27 గురువారం ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఎ.ఐ.సి.సి.) ప్రధాన కార్యాలయం – ఇందిరా భవన్, న్యూ ఢిల్లీలో జిల్లా, నగర కాంగ్రెస్ అధ్యక్షుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి వైఎస్ఆర్ కడప జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి హాజరయ్యారు. ఈ సమావేశానికి ఎ.ఐ.సి.సి. అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షత వహించారు. అలాగే, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, లోక్సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు కేసీ వేణుగోపాల్ (సంస్థాపనా వ్యవహారాలు), జైరాం రమేష్ (సంప్రదింపులు) కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్, పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి పాల్గొని ప్రసంగించారు. త్వరలో జిల్లా అధ్యక్షులకు విశేషాధికారాలు కట్టబెట్టనున్నారు. జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే రాహుల్ గాంధీ వంటి ప్రముఖులు నేరుగా జిల్లా అధ్యక్షులతో సంప్రదింపులు చేస్తారు. త్వరలో కేంద్ర నాయకులు జిల్లా కార్యాలయం సందర్శించి పార్టీని బలోపేతం చేస్తారు. పార్టీని గ్రామ స్థాయిలో మరింత బలోపేతం చేయడం, ప్రజలతో నేరుగా మమేకమై, వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయడం వంటి అంశాలపై చర్చించబడింది. సమావేశంలో పలు తీర్మానాలు ఆమోదించబడ్డాయి.

**పాస్టర్...ప్రవీణ్ పగడాల అకాల మరణం-ఇది సాధారణ ప్రమాదమా, హత్యా?**

క్రైస్తవ మత గురువు ప్రవీణ్ పగడాల రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం బాధాకరం, విజయ జ్యోతి, ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.అయితే ఈ ప్రమాదం కేవలం యాదృచ్ఛికమా లేదా హత్యా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకవేళ, హత్య అయితే ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు మరింత బాధ్యతగా వ్యవహరించాలని, సమగ్ర విచారణ జరిపించి న్యాయం చేయాలని. ప్రభుత్వం అన్ని మత ప్రధానులకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని, వారి భద్రతను కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయజ్యోతి డిమాండ్ చేశారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన ముగ్గురు అరెస్టు : ఎస్ఐ కొండారెడ్డి

**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల పట్టణంలోని పోలీస్ చెక్ పోస్ట్ వద్ద పోరుమామిళ్ల ఎస్సై కొండారెడ్డి ఆదేశాల మేరకు వాహనాలను తనిఖీ చేయుచుండగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ముగ్గురు వ్యక్తులను బ్రీత్ అనలైజర్ ద్వారా తనిఖీచేయగా మద్యం సేవించినట్లు నిర్ధారిం చారు. పోరుమామిళ్ల మండలానికి చెందిన యుగంధర్, గంప రాజు, అలాగే కలసపాడు మండలానికి చెందిన బాల అంకిరెడ్డి అను ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి, వారి వాహనాలను సీజ్ చేసి నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## లీకేజ్ కుంభకోణంలో సూత్రధారులలో పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** వేంపల్లి ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం పై కేసు లేకుండా లాబీయింగ్,వైసీపీ రాజకీయ ఒత్తిళ్ల కారణమే పాత్రధారులపై కేసులు ప్రైవేటు విద్యాసంస్థల స్వలాభం కోసం ప్రశ్నాపత్రం లీకేజ్ సాక్షాత్తు డిఇఓ గారే వేంపల్లిలో ప్రశ్నాపత్రం లీకేజ్ ను పట్టుపడితే అక్కడి వారిపై చర్యలేవి...ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.ఎం.ఓబులేసు యాదవ్ ఆర్జెడి కార్యాలయం ఎదుట ఆర్ఎస్ఎఫ్ ఆందోళన అనంతరం ఆర్జెడి గారు లేకపోవడంతో కార్యాలయం డోర్‌కు పత్రం అందజేశారు. పదవ తరగతి గణిత ప్రశ్నాపత్రం లీకేజ్ కుంభకోణంలో అసలు సూత్రధారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి, విద్యాసంస్థలు గుర్తింపు రద్దు చేయాలని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.ఎం.ఓబులేసు యాదవ్ డిమాండ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వల్లూరు లో ప్రశ్న పత్రం లీక్ చేసి, వేంపల్లి కి వాట్సాప్ ద్వారా పంపడం అంటే ముందుగానే ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం సిండికేట్ అయి లక్షల రూపాయలు చేతులు మార్చుకొని పక్కా ప్రణాళిక బద్ధంగా చేశారని ఆరోపించారు ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ కీలక నేత కనుసన్నుల్లోనే ఈ వ్యవహారం అంతా నడిచిందని ఆరోపించారు డీఈఓ గారు స్వయంగా వేంపల్లి గర్ల్స్ హైస్కూల్లో వాట్సాప్ లో వచ్చిన ప్రశ్నాపత్రాన్ని లీక్ అయిందని చెప్పారని వీటికి కారణమైన వారిపైన చర్యలకు ఫిర్యాదు చేసిన సందర్భం లేదన్నారు. ప్రశ్న పత్రం లీక్ అయినా వేంపల్లి పరీక్ష కేంద్రంలో ప్రయివేట్ స్కూల్ యూనియన్ నాయకుని ఎక్కువ మంది విద్యార్థులు వున్నారని అక్కడ సర్క్యులేట్ చేసిన ఆ స్కూల్ యాజమాన్యం. ఈ కుంభకోణంలో పాత్రధారులపై మాత్రమే కేసు నమోదు చేశారని తెలిపారు.ఈ లీకేజీ వ్యవహారం మొత్తం వేంపల్లి ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ నాయకులు మరో ప్రధానంగా స్కూల్ యాజమాన్యం కీలకంగా వ్యవహరించాలని అందరికీ తెలిసిన వారి పైన ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని డిఇఓ ను ప్రశ్నించారు. వీళ్ళ విద్యా వ్యాపారం కోసం ర్యాంకుల కోసం ముగ్గురు ప్రధాన స్కూల్స్ యాజమాన్యం కుట్ర పద్దారని మండిపడ్డారు. కేసులో ప్రధానమైన సూత్రధారుల పేర్లు లేకుండా యాజమాన్యం లాభం చేస్తూ వీరి వెనకాల వైసీపీ హస్తం ఉందని ఆరోపించారు. తక్షణమే ఆర్జెడి గారు ప్రశ్నాపత్రం లీకేజ్ పై ఎస్పీకి ఫిర్యాదు చేయాలని సూచించారు అసలు సూత్రధారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నవీన్, నాయకులు సిద్దిక్, వినీల్, వెంకట్, సురేంద్ర రెడ్డి, కార్తీక్, గిరి తదితరులు పాల్గొన్నారు.

### కూటమి ప్రభుత్వంలో

# విద్యావ్యవస్థ ఎటు పోతున్నదో

**వేంపల్లె, మేజర్‌న్యూస్:** గత ఐదు సంవత్సరాలుగా కుంటుపడుతున్న విద్యా వ్యవస్థను గాడిలో పెట్టడానికి అయితే లోకేష్ ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటే కొన్నిచోట్ల జిల్లా అధికారులు తమ పట్టుదల కోసం వ్యవస్థలో చిలుగు తెస్తున్నారు. ఇది బాధాకరం ప్రాథమిక ఉన్నత విద్య విద్యార్థులకు అందడానికి అటు ప్రభుత్వం పాఠశాలలో ఇటు ప్రైవేట్ పాఠశాలలు కృషి చేస్తున్నాయి వాటిపై పర్యవేక్షణ చేస్తూ విద్యావ్యవస్థను జిల్లాలో గాడిలో పెట్టే పని సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారులదే అయితే ప్రభుత్వ రంగంలో ఉంటూ ప్రభుత్వ ఉపాధ్యాయులను అజమాయిస్తూ చేయవలసిన అధికారి అందరితో సఖ్యతగా లేకపోతే ప్రభుత్వం ఆశించిన ఫలితాలు ఆ జిల్లాల్లో వచ్చేది కష్టమే నేడు అదే పరిస్థితి కడప జిల్లాలో ఉండడం దురదృష్టకరం విద్యావ్యవస్థలోకి రాజకీయాలు తీసుకురావడం వ్యక్తిగత ఇమేజ్ ల కోసం వైశ్యామ్యాలు పెంచడం ఎప్పటికీ మంచిది కాదు జిల్లాలో విద్యావ్యవస్థను సరిదిద్ది అత్యున్నత ఫలితాలు రాబట్టడంలో జిల్లా అధికారులు ఎంతో బాధ్యతతో ఉంటూ ప్రభుత్వ ఉపాధ్యాయులకు అంతే బాధ్యత ఉంది అయితే ఎక్కడో చిన్న విభేదాలు ఉంటూనే ఉన్నాయి. వాటిని దాటుకొని ముందుకు వెళ్తేనే ఆశించిన ఫలితం వస్తుంది అక్కడే కడప జిల్లాలో సమస్య ఏర్పడింది ఎక్కడో జిల్లాలో అక్కడ అధికారి చేసిన విధానం గానే విధానం గాని తాలు చేయాలని పేరు రావాలని ఆశించడం చాలా తప్పు ప్రస్తుతం కడప జిల్లాలో పేపర్ లీకేజ్ విషయంలో జిల్లా ఉన్న అధికారులని ఉద్యోగుల మధ్య అదే జరుగుతున్నది విచారణ జరిపిన పోలీసులు ప్రభుత్వ ఉపాధ్యాయుల పాత్ర లేదని స్పష్టంగా చెబుతున్నా సమస్యను చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయడంలో జిల్లా విద్యాశాఖ అధికారికి ప్రభుత్వ ఉద్యోగుల మధ్య పెద్ద అగాధం ఏర్పడిందని చెప్పవచ్చు ముందుగానే ఉద్యోగ వర్గాలలో ముఖ్యంగా ఉపాధ్యాయ రంగంలో టీచర్ల మధ్య గ్రూపు విభేదాలు ఉన్నాయి అనేది స్పష్టం అటువంటి పరిస్థితుల్లో జిల్లా విద్యాశాఖ అధికారి జిల్లాలో అందరితో సఖ్యతగా ఉండి ఉపాధ్యాయ విధి నిర్వహణకు తన వంతు సహకారం అందిస్తే జిల్లా విద్యా వ్యవస్థ ఫలితాలు అద్భుతంగా ఉంటాయి. ఉపాధ్యాయ ఉపాధ్యాయ ఉత్తినే మాత్రమే గాక ఇతర పథకాల అమలులో కూడా తమ వంతు సహకారం అందిస్తున్నది అందరికీ తెలిసినదే జనాభా లెక్కల నుండి ఎన్నికల వరకు వారి పాత్రను పోషిస్తున్నారు ఇటువంటి చర్యలతో ఉపాధ్యాయులు తాము కేవలం ఉపాధ్యాయ ఉత్తినే కె అంకితమవుతామని అవుతామంటే మిగిలిన వాటికి ఎవరు పని చేస్తారని ఆలోచించాల్సిన పరిస్థితి ఉంది లక్షల్లో జీతాలు తీసుకుని ఉపాధ్యాయులు కేవలం చిన్న మొత్తం తమ క్యాడర్ను కాపాడుకుంటూ చాలా వరకు జరగదు పరీక్షల్లో ఉద్యమ ఫలిత ఉత్సవం ఫలితాలు సాధించడానికి అటు ప్రైవేటు ఇటు ప్రభుత్వ పాఠశాల లో పోటీ పడుతూ ఉన్నాయి అనేక చర్యలు తీసుకుంటూ ఉంటారు అయితే పరీక్షా పత్రాలు బయటకు పంపే చర్యలు హెడ్మాస్టర్ స్థాయిలో ఉన్న వారు ఎంతవరకు చేస్తానని ఆలోచించాలి కేవలం ప్రైవేటు బయట వ్యక్తులు కేవలం కిందిస్థాయి వ్యక్తులతో బయట వ్యక్తులు తో కుమ్మక్కై ఇటువంటి చెల్లులు చేపడతారు దానికి గెస్టెడ్ ర్యాంకులలో ఉన్న ఉద్యోగులకు కేసులు బనాయించడం ఎంతవరకు సమంజసం జిల్లా ఉన్నతాధికారి విషయంలో మరింత పట్టుదలకు పోయి తన వ్యక్తిగత ప్రతిక్షణం పెంచుకోవడానికి కృషి చేసిన ఉద్యోగ వర్గాలు ఆరోపిస్తున్నారు జరిగిన విషయంలో క్షమింపదగిన అంటూ ఏ స్థాయిలో జరిగిందో పోలీసుల విచారణలో జరిపి పోలీసు రిపోర్ట్ మేరకు కేసు నమోదు చేస్తే జిల్లా అధికారి గారికి హోదా ఉండేది ఏది ఏమైనా సోమవారం జరిగిన ఘటన క్షమించరని అయింది పరిష్కారానికి ఎన్నో మార్గాలు ఉన్నా వాటిని పక్కన పెట్టి తమ పట్టుదల కోసం ముందుకు పోవడం బాధాకరం. వేంపల్లిలో జరిగిన సంఘటన చూస్తే ఉపాధ్యాయుల దీన స్థితి అర్థం అవుతుంది. 11:30 కి సైన్స్ పరీక్ష ముగిసిన తరువాత పదవ తరగతి జిల్లా పరిశీలకులు మధుసూదన్ రావు 11:35కు విద్యార్థులు ఇళ్లకు వెళ్లే సమయంలో బాలికల హైస్కూల్ పరీక్ష సెంటర్ వద్దకు వచ్చి సెంటర్ బయట దొరికిన కొన్ని కాపీలను తీసుకొని రెండో అంతస్తులు కి వెళ్లి ఆ సెంటర్ చీఫ్ డిపార్ట్మెంటల్, ఇన్విజిలేటర్లను బాధ్యులను చేస్తూ భయపెడుతూ బాలికల పాఠశాలలో ఉన్న రెండు సెంటర్ ల నుండి 26 మంది సిబ్బంది అందరినీ రిలీవ్ చేయాలని వారిపైన చర్యలు తీసుకోవాలని పట్టుపట్టడం దురదృష్టకరం. డీఈఓ కార్యాలయం ప్రత్యేకంగా నియమించబడ్డ సెట్టింగ్ స్క్వాడ్ కూడా మాస్ కాపీయింగ్ ను ప్రోత్సహించారని ఆరోపిస్తూ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. నిక్కచ్చిగా నిజాయితీగా సైన్స్ పరీక్షను నిర్వహించిన వారిని వేధించడం జరిగింది.పరీక్షా సమయంలో సెంటర్ ను విజిట్ చేయకుండా పరీక్ష ముగిసిన తర్వాత ఏం జరిగిందో తెలుసుకోకుండా చర్యలు అంటూ బెదిరించడం ఎంతవరకు సమంజసం అని ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఎక్కడా ఏ స్థాయిలో కూడా అధికారులకు కిందిస్థాయి సిబ్బందికి సమన్వయం లేదు. కేవలం భయపెట్టడం, బెదిరించడమే ఉన్నతాధికారులకు పరిపాటి అయ్యింది. ఇంత ఒత్తిడిలో పరీక్షల విధులు అంటేనే టీచర్లు హడలిపోతున్నారు. వాస్తవాలు, పరిస్థితులు తెలుసుకోకుండానే అధికారులు చర్యలకు ఉవ్విళ్ళు ఊరుతున్నారని కొందరు ఉపాధ్యాయులు వాపోయారు.ఇలా అయితే పరీక్షలు నిర్వహించలేమని ఉపాధ్యాయుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఏర్పడిన ఈ ఆగాధం ను ప్రభుత్వ ఉన్నతాధికారులు సరి చేయడానికి చర్యలు తీసుకోవాలసిన అవసరం ఎంతైనా వుంది. ముందు ముందు జిల్లాలోని ఉపాధ్యాయ సహకారం ఏ విధంగా ఉంటుందో వేచి చూడాల్సిన అవసరం